ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

# సూర్య

బుధవారం
18-10-2023
పేజీలు 12

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం




## జీసీసీ సహజ ఉత్పత్తుల మార్కెట్ మరింత విస్తృతం

**నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం రాజన్నదొర**




**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** గిరిజనులు, వినియోగదారులు, ఉద్యోగులకు అవసరమైన శ్రీఘ్ర సేవలు, సమగ్ర సమాచారాన్ని అందించడంతో పాటు జిసిసి సహజ ఉత్పత్తుల మార్కెట్ ను మరింత విస్తృతం చేసేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) నూతన వెబ్ సైట్ దోహదపడుతుందని ఎపి డిప్యూటి సిఎం పీడిక రాజన్నదొర అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమలో జిసిసి నూతన వెబ్ సైట్ ను రాజన్నదొర బటన్ నొక్కి ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దాండే, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ జే.మురళి, జిసిసి వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్, ట్రైకార్ ఎం.డి. రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ చీఫ్ (మిగతా 2వ పేజీలో)

## ఓటింగ్ యంత్రాల తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున

**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్ :** చినగదిలి ఈవీఎం గొడౌన్‌లో వున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా ఎ మల్లికార్జున మంగళవారం ఉదయం పోలీస్ కమీషనర్ ఏ. రవి శంకర్ , జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (మిగతా 2వ పేజీలో)

## జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులుగా పంచకర్ల రమేష్‌బాబు

**ఉత్తర్వులు జారీచేసిన ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్**



విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులుగా పంచకర్ల రమేష్‌బాబును నియామకం చేస్తూ ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఉత్తర్వులు జారీచేశారు. పంచకర్ల రమేష్‌బాబు గతంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతూ, జనసేన (మిగతా 2వ పేజీలో)

గ్లోబల్ మారీటైం సమ్మిట్‌లో ఔటర్ హార్బర్ అభివృద్ధికై

## విశాఖ పోర్టు, నేవీల మధ్య ఎంవోయూ




**సూర్య ప్రతినిధి, విశాఖపట్నం**

ముంబైలో జరుగుతున్న గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ లో విశాఖపట్నం పోర్టు అధారిటీ పలు ఎంవోయూలు కుదుర్చుకుంది. కేంద్ర పోర్టులు నౌకా జలరవాణా శాఖా మంత్రి శరబానంద్ సోనోవాల్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోడీ గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023ను ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు అధారిటీ రెండు ఎంవోయులను కుదుర్చుకుంది. నేషనల్ హైవే అధారిటి ఆఫ్ ఇండియాతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ప్రస్తుతం కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలా నగర్ వరకూ ఉన్న నాలుగులైన్ల రోడ్డును ఆరులైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం పోర్టు 501 కోట్ల రూపాయలను వెచ్చించనుంది. ఔటర్ హార్బర్ ను అభివృద్ధి చేసేందుకు ఇండియన్ నేవీతో పోర్టు మరో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఔటర్ హార్బర్‌లో (మిగతా 2వ పేజీలో)

ఇండియా - ఆస్ట్రేలియా

## టీ 20 మ్యాచ్‌కు భారీ ఏర్పాట్లు

- భారీ ఎత్తున ప్రేక్షకులు వస్తారని అంచనా
- ఉచితంగా 10 వేల మందికి బిగ్ స్క్రీన్ ద్వారా మ్యాచ్ చూసే అవకాశం : ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి




**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** ఇండియా-ఆస్ట్రేలియా టీ 20 క్రికెట్ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎస్ ఆర్ గోపీనాథ్ రెడ్డి చెప్పారు. డాక్టర్ వైఎస్ఆర్ ఏసీఏ, వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో మంగళవారం మ్యాచ్ కార్యనిర్వాహక కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టేడియం వీక్షకుల సామర్థ్యం 27 వేల మందికేనని (మిగతా 2వ పేజీలో)

# దర్జాగా కబ్జా

- అధికార వైసీపీ నాయకులకు ధీటుగా టి డి పి నేతల కబ్జాలు
- ఆక్రమణ భూమికి ఆనుకుని ఉన్న చెరువునీ వదలేదు
- ప్రేక్షకపాత్ర పోషిస్తున్న రెవెన్యూ అధికారులు

**గరివిడి మండలం తోండ్రంగిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు**



**విజయనగరం బ్యూరో, అక్టోబర్ 17, మేజర్ న్యూస్:** మంత్రి బొత్స సత్యన్నారాయణ ఇలాక చీపురుపల్లిలో భూ కబ్జాలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ జాగా కనిపిస్తే చాలు దర్జాగా కబ్జా చేసేస్తున్నారు. భూ అక్రమణల విషయమై అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులనే తారతమ్యత లేదు. ప్రభుత్వ భూములను ఆక్రమించడంలో ఒకరికి మించి మరొకరు ఎత్తుగడలు వేసి మరీ స్వాహ చేస్తున్నారు. ఎవరికి నచ్చినట్టు వారు శక్తి వంచనకు మించి మరీ కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారేమోనని అనుకుంటే పప్పులో కాలేసినట్టే. మేమూ ఖద్దరు చొక్కాలు వేసినవారిమే మాకదేమీ దొడ్డ విద్య కాదన్నట్టు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా దర్జాగా కబ్జా చేయడమే ఇక్కడ విశేషం.

**వివరాల్లోకి వెళ్తే...**

విజయనగరం జిల్లా (మిగతా 2వ పేజీలో)

## సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి



**పార్వతీపురం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్:** గృహ నిర్మాణ పథకంలో మంజూరైన ఇంటి నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, సకాలంలో పూర్తిచేయించాలని ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి విష్ణుచరణ్ (మిగతా 2వ పేజీలో)

## కొత్తమ్మ తల్లి దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్ :** కోటబొమ్మాలిలో అంగరంగ వైభవంగా నిర్వ హిస్తున్న శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని నరసన్నపేట ముఖ్య నాయకులతో కలసి దర్శించుకున్న మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన దాసన్న. (మిగతా 2వ పేజీలో)

## మహిళ దారుణ హత్య



వార్త 2లో

## గ్లోబల్ మారీటైం సమ్మిట్‌లో ఔటర్ హార్బర్ అభివృద్ధికై ...

(మొదటి పేజీ తరువాయి)

నేవీ పలు అభివృద్ధి పనులను చేపట్టనుంది. రెండు ఎంవోయూలను పోర్టు తరపున చైర్ పర్సన్ డా ఎం. అంగముత్తు, ఐఏఎస్, డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబె నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా తరపున ఎంకే వాత్సోర్, జోనల్ ఆఫీసర్, వెస్ట్ జోన్, నేవీ తరపున అడ్మిరల్ నెల్సన్ డిసౌజా సీఎస్ ఓ (టెక్) ఈఎన్సి లు ఎంవోయూలపై సంతకాలు చేశారు. మరో ఎంవోయూ పోర్టు, ట్రయాన్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య జరిగింది. ఇందులో భాగంగా పోర్టు శాలిగ్రామ పురంలోని భూమిని ట్రయాన్ సంస్థకు దీర్ఘకాలిక లీజుకు ఇవ్వనున్నారు. ఒప్పందం విలువ 900 కోట్ల రూపాయలు. ఒప్పందంలో భాగంగా కన్వెన్షన్ సెంటర్లు, ఐటీ టవర్లు నిర్మించనున్నారు. పోర్టు తరపున చైర్ పర్సన్, ట్రయాన్ సంస్థ తరపున రజనీష్ మహాజన్, డైరెక్టర్ లు సంతకాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో సంతకాలు జరిగాయి. గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023లో భాగంగా విశాఖపట్నం పోర్టు ఏర్పాటు చేసిన స్టాల్ ఆహూతులను అమితంగా ఆకట్టుకుంటోంది. ప్రపంచం నలుమూలల నుంచి సమ్మిట్ విచ్చేసిన ప్రతినిధులు విశాఖపట్నం పోర్టు స్టాల్ ను సందర్శించి పోర్టు అధికారులతో సంప్రదింపులు జరిపారు. వాణిజ్య సంబంధాలను మెరుగుపరచుకునేందుకు విశాఖపట్నం పోర్టులో ఉన్న అవకాశాలను అడిగి తెలుసుకుంటున్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఏపి ప్రభుత్వంతో కలిసి ప్రత్యేకంగాస్టేట్ సెషన్ ను నిర్వహించింది. ఈ సెషన్ ను పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు ప్రారంభించారు. ఈ సెషన్ లో ఏపి ప్రభుత్వం తరపున ఐటి, పరిశ్రమలు పెట్టుబడులు వాణిజ్యం హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని ప్రసంగించారు. పలువురు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలో ఉన్న వాణిజ్య అవకాశాలను ఆ సక్తిగా తెలుసుకున్నారు.

## ఓటింగ్ యంత్రాల తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ స్టేషన్లకు సంబంధించి అవసరమైన ఈవీఎంలను సుమారు 30 రోజులపాటు రాజకీయ పార్టీల సమక్షంలో పూర్తిస్థాయిలో పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ప్రతి యంత్రంలో ఓట్లు వేసిఏదైనా సాంకేతిక లోపం ఉంటే వాటిని పక్కన పెట్టి, మిగిలిన వాటిని ఆమోదించే ప్రక్రియ అని వివరించారు. బెంగుళూరు నుంచి వచ్చిన బెల్ ఇంజినీర్ల నిర్వహణలో వెబ్ క్యాస్టింగ్, పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ జరిగే కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీలు ప్రతినిధులు హాజరై ఈవీఎం సాంకేతికతపై అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఈవీఎం కేంద్రంలో మొబైల్ ఫోన్లు నిషేధమని.. గుర్తింపు కార్డులు ఉన్న సిబ్బంది మాత్రమే పనిచేస్తారని, సీసీ కెమెరాల్లో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిసిసి నూతన వెబ్ సైట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం రాజన్నదొర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో గత నాలుగేళ్లలో గిరిజనుల సాధికారత సాధనలో జిసిసి అన్యాహ్యమైన, మంచి ఫలాలను గిరిజనులకు అందించిందని అన్నారు. జిసిసి గిరిజనుల నుంచి అటవీ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు చేసి హోల్ సేల్, రిటైల్ మార్కెట్ లో విక్రయించడంతో పాటు గిరిజనులకు డి.ఆర్.డిపోల ద్వారా రేషన్ సరుకుల సరఫరా, పెట్రోలు బంకుల ఏర్పాటు, వివిధ రాష్ట్రాల్లో రిటైల్ అవుట్ లెట్ల ద్వారా ఉత్పత్తుల విక్రయాలు, వన్ ధన్ వికాస కేంద్రాల ఏర్పాటు, అరకు వ్యాలీ కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో విశేషమైన కృషి చేస్తూ సత్ఫలితాలను సాధిస్తుందని అన్నారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన జిసిసి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బందికి అభినందనలు తెలియజేసారు. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జిసిసి) 2022-23లో తన ప్రధాన కార్యకలాపాల ద్వారా రూ.494.25 కోట్లను గిరిజన ఆర్థిక వ్యవస్థలోకి పంపింది. రూ.75.56 కోట్ల అటవీ మరియు వ్యవసాయ ఉత్పతుల కొనుగోలు చేయడం జరిగినది. ఇంత స్థాయిలో గిరిజన ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గాను గిరిజన సంక్షేమ శాఖ నేతృత్వంలో జిసిసి చేస్తున్న కార్యక్రమాలను సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు జిసిసి సహజ ఉత్పత్తుల మార్కెట్ ను మరింతగా విస్తరించేందుకు ఈ వెబ్ సైట్ విశేషంగా దోహదపడగలదని రాజన్నదొర ఆశాభావం వ్యక్తం చేసారు.జిసిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో జిసిసి అందిస్తున్న సేవలు, ఖర్చు పెడుతున్న నిధులు, ప్రణాళికలు, ఫలితాలు వంటి వివరాలు అన్ని గణాంకాలతో సహ నూతన వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. జిసిసి గిరిజన ప్రాంతాల్లో సేకరించిన ముడి సరుకులతో పారిశ్రామిక యూనిట్లలో తయారుచేసి మార్కెట్ లోకి విడుదల చేస్తున్న సహజ ఉత్పత్తుల ఆన్ లైన్ ద్వారా కొనుగోలు చేసే ఆన్ లైన్ షాపింగ్ తో పాటు సోషల్ మీడియా వేదికలను ఈ నూతన వెబ్ సైట్ తో అనుసంధానించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వున్న జిసిసి ప్రధాన కార్యాలయంతో సహా ప్రాంతీయ కార్యాలయాలు, ఉద్యోగుల వివరాలను సమగ్రంగా అందుబాటులో వుంచడంతో పాటు, పారదర్శకత, జవాబుదారీతనం పెంచే చర్యల్లో భాగంగా జిసిసి సిబ్బంది బదిలీలు, ఉత్తర్వుల వివరాలతో పాటు టెండర్లు, నోటీసులు, ప్రకటనలు సమగ్రంగా ఈ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయని వివరించారు.

# దర్జాగా కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

గరివిడి మండలం, తోండ్రంగి రెవెన్యూలోని సర్వే నంబర్ 236- 2 లో సుమారు ఎ. 4.80 సెంట్ల ప్రభుత్వ బంజరు భూమి ఉంది.ఇందులో ఎ. 1.50 సెంట్లు భూమిని 50 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ప్రభుత్వం సాగు చేసుకోమంటూ డి పట్టా ని ఇచ్చిందట. అయితే కొన్నాళ్ళు పాటు సాగుచేసుకుని ఆపై తలెత్తిన అనివార్య కారణాల వల్ల సదరు వ్యక్తి మామిడి మొక్కలు నాటేసి వేరే ప్రాంతానికి వలస వెళ్లిపోయాడట.సేద్యం లేక కొన్నేళ్లుపాటు ఆ భూమి ఖాళీగా ఉండటంతో ఆక్రమాదార్ల కన్ను ఆ భూమి పై పడింది. ఇంకేముంది కొంతమంది అక్రమణదార్లు దశలవారీగా స్వాధీనం చేసుకున్నారట. అయితే ఇటీవల ప్రభుత్వం 20 ఏళ్ళు దాటిన డీ పట్టా భూములను అమ్ముకోవచ్చంటూ తెచ్చిన జీ. ఓ తో ఇక్కడ భూములకు ఒకసారిగా రెక్కలొచ్చేసాయి. ఈ అవకాశము తనకే దక్కాలని ఆశపడ్డ ఓ టి. డి. పి నేత పథక రచన చేసాడు. అక్కడ ఎప్పటి నుండో ఆక్రమించి ఉన్న వారిని ఖాళీ చేయించి తన అనుయాయిలను ఆ భూమి పైకి తెచ్చాడు. ఇంకేముంది అడ్డు వచ్చిన వారిపై బెదిరింపు ధోరణిలో వెళ్లి ధర్జాగా కబ్జా చేయిస్తున్నాడు. ఈ క్రమంలో ఎ. 1.50 సెంట్ల భూమికి ఆనుకుని ఉన్న 3 ఎకరాల భూమిని ఇప్పటికే ఆక్రమించారట. అక్కడితో ఆగక ఆ భూమికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ చెరువుని కూడా కబ్జా చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

**కబ్జాకు పాల్పడింది టి.డి.పి నాయకుడట...!**

ఈ వ్యవహారం నడుపుతున్నది గుర్ల మండలం, నాగళ్ళవలసకి చెందిన ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడట. నాగళ్ళవలసకి చెందిన ఆ నేత టి.డి.పి తరపున మండల స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. గరివిడి మండలంతోండ్రంగి రెవెన్యూ, గుర్ల మండలం నాగళ్ళవలసని ఆనుకుని ఉండటంతో ఆ నేత కన్ను ఈ భూమిపై పడిందట.

ఆక్రమణ భూమికి ఆనుకుని ఉన్న చెరువు కబ్జా :

ప్రభుత్వ బంజరు భూమిని ఇష్టానుసారంగా ఆక్రమించుకోవడంతోపాటు కబ్జాకి కాదేది అనర్హం అన్నట్టు దానికి ఆనుకుని ఉన్న సాగునీటి చెరువుని కూడా సస్యక్యంగా కబ్జా చేశారు. ఇప్పటికే చెరువుకి ఓ వైపు ఉన్న గట్టు అంతా కబ్జా చేసి తమ ఆక్రమణ భూజాబితాలో కలిపేశారు.

**బీ. టీ రోడ్డుకి ఆనుకుని ఉండటంతో గిరాకీ :**

ఈభూమి బంజరు భూమి అయినప్పటికీ బీటీ రోడ్డుకి ఆనుకుని ఉండటంతో దీని గిరాకీ పెరిగిందట. ఎటువంటి కాగితాలు లేకుండానే అప్పుడే కోటిన్నర రూపాయలకు అమ్మేశారట. మెల్లగా హక్కులు పుట్టించి అంతకు మించిన ధర కు విక్రాయించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం

ఆక్రమణదార్లపై చర్యలకు నోచుకోని రెవెన్యూ అధికారులు :

ఈ వ్యవహారం అంతా కొన్ని రోజులుగా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరుగుతున్నప్పటికీ ఆక్రమణదార్లపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కబ్జాదార్ల నుండి అమ్యామ్యాలు పుచ్చుకుని ప్రేక్షకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

**చర్యలు చేపతామ్**

తొండ్రంగిలో ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ మేరకు సంబదిత రెవిన్యూ గ్రామ వీ. ఆర్. ఓ.ను తనిఖీ కోసం ఘటన స్థలంకు పంపించడం జరిగింది. ఆక్రమిస్తున్న వ్యక్తుల పూర్తి వివరాలు విస్తీర్ణం, సంబంధిత పూర్తి సమాచారాన్ని నివేదిక రూపం లో ఇవ్వాలని ఆదేశించాను.నివేదిక వచ్చిన వెంటనే భూ ఆక్రమిత చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం

## ఇండియా - ఆస్ట్రేలియా టీ 20 మ్యాచ్‌కు భారీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కానీ అంచనా మాత్రం భారీగా ఉంటుందని చెప్పారు. అందుకే మరో 10 వేల మంది మ్యాచ్‌ను అదే సౌండ్‌తో తిలకించేందుకు ఓ బిగ్ స్క్రీన్ ద్వారా ఏర్పాట్లు చేయాలనుకుంటున్నామని వివరించారు. అయితే ఇది ప్రాథమిక దశలోనే ఉందని కమిటీ నిర్ణయం మేరకు ఏర్పాట్లు త్వరితగతిన చేయాలని భావిస్తున్నామన్నారు. మ్యాచ్‌కు వచ్చే ప్రేక్షకులందరికీ అవసరమైన పార్కింగ్, తాగునీరు, ఆహారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గత మ్యాచ్‌లలో వచ్చిన సమస్యలను పునరావృతం కాకుండా తప్పులను సరి చేస్తున్నామని వెల్లడించారు. మొదటి టీ20 కావడంతో ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అయిదు వేల టికెట్లు మినహా మిగిలిన టికెట్లన్నీ ఆన్ లైన్, ఆఫ్ లైన్‌లోనే విక్రయిస్తామని అయితే ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా అందరికీ టికెట్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన సలహాలు ఇవ్వాల్సిందిగా కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా, క్రికెటర్లకు, వీక్షకులకు అవసరమైన రవాణా సదుపాయం, వీఐపీలకు భద్రత, క్రికెట్ మ్యాచ్‌ను తిలకించేందుకు ఎక్కడెక్కడ నుంచో వచ్చే సాధారణ ప్రేక్షకులు తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకునేలా అవసరమైన భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ. రవి శంకర్ మాట్లాడుతూ ప్రేక్షకుల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, ఈపీడీసీఎల్ సీఎండీ పృధ్వీతేజ్, ఆర్టీసీ రీజనల్ మేజర్ ఏ అప్పలరాజు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి ఏవిచలం, సీపో శివారెడ్డి, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు,స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

హౌసింగు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలపై సాలూరు నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశాన్ని ప్రోజెక్టు అధికారి చాంబరులో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రోజెక్టు అధికారి మాట్లాడుతూ ఇళ్లు మంజూరయి ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించి వెంటనే ప్రారంభించేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహ నిర్మాణాలు పూర్తిచేయాలని హౌసింగు అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలలో నిర్మాణ పనులు వేగవంతం చేయుటకు మరియు పూర్తిచేయుటకు అవసరమైన మౌళిక సదుపాయాలు కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగు డిప్యూటీ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య

గాజువాక , అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ దారుణ హత్యకుగురి అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా మారికవలస ప్రాంతంలో నివాసం ఉంటున్న కోడూరు సుభాషిని (45) పాటు రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పనిచేస్తున్న పెదగంట్యాడ సీతానగరం ప్రాంతానికి చెందిన కానూరి అలివేలు కు ఆరోగ్యం బాగో లేకపోవడంతో పరామర్శించడానికి సుభాషిని సీతానగరం వచ్చిందని తెలిపారు. సుభాషిని తో పాటుగా వచ్చిన శ్రీనివాస్ అలివేలు ఇంటి దగ్గరే కత్తితో మూడు చోట్ల పొడిచి రోడ్డు మీదకు లాక్కొని వచ్చి పడేయడంతో సుభాషిని అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. హార్బర్ ఏసిపి మోసెస్ పాల్ పర్యవేక్షణలో న్యూ పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులుగా పంచకర్ల రమేష్‌బాబు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన గతంలో పెందుర్తి, యలమంచలి నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో యలమంచిలి నుంచి టీడీపీ తరుపున పోటీచేసి ఓటమి పాలయ్యారు. అనంతరం వైఎస్సార్‌సీపీలో చేరడం... అక్కడ పరిస్థితులు నచ్చకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి, రెండు నెలల క్రితం జనసేన పార్టీలో చేరారు. ప్రస్తుతం ఆ పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియామకం చేశారు.

# సర్వాంగ సుందరంగా విశాఖ

**జిల్లా అభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టాలి.**

**అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దాలి.**

**రాష్ట్ర మున్సిపల్ , పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్**



విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :విశాఖను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర మున్సిపల్ , పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం వీఎంఆర్డీఏ కార్యాలయంలో వీఎంఆర్డీఏ ద్వారా విశాఖలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల ప్రగతికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ ద్వారా విశాఖలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల ప్రగతికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో గుంతలు లేని రోడ్లు, పరిశుభ్రత, సుందరీకరణ పనులు వంటివి చేపట్టాలని అన్నారు . అదేవిధంగా వేస్ట్ మేనేజ్మెంట్ పనులు సవ్యంగా జరిగేటట్లు చూడాలని తెలిపారు. విశాఖను చూసేందుకు జనం మరింతగా ఎగబడేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఎక్కడా లోటు పాట్లు లేకుండా ప్రణాళికబద్ధంగా మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అమ్యూజ్మెంట్, థీమ్ పార్కుల ఏర్పాటు, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాల రూపకల్పన చేయాలన్నారు. టి20, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు విశాఖ నగరంలో నిర్వహించామన్నారు. విశాఖ నగరానికి బీచ్ ప్రకృతి ప్రసాదించిన వరమని, పలు బీచ్ లను సుందరంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వీఎంఆర్డీఏ పరిధిలో పెండింగ్ లో ఉన్న పలు ప్రాజెక్టు లను త్వరత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ సెక్రటరీ రంగయ్య, జాయింట్ కమిషనర్ రవీంద్ర, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన కాలువలోని గుర్రపు డెక్క తొలగింపు

గరుగుబిల్లిఅక్టోబర్ 17మేజర్ న్యూస్: ఒకవైపుజంజావతి కాలువ ద్వారా సాగునీరు అందకపోవడం,ఇంకొక వైపు గడిచిన పది, పదిహే నురోజుల నుంచివర్షాలుకురవకపోవడంతో వరి పంటలు ఎండిపోయిన దశకుచేరుకోవడంతో అన్నదాతలుఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు స్పందించారు .ఈమేరకు జంజావతికాలువలోపేరుకుపోయినగుర్రపుడెక్కను యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు మండల పరిషత్ నుంచి దాదాపు నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు కుచర్యలుచేపట్టారు.ప్రస్తుతం పార్వతీపురం మండలంబాలగుడబ గ్రామంసమీపమునుంచి జంజావతి కాలువలోఉన్న గుర్రపుడెక్కను జెసిబితో తొలగిస్తున్నారు.అదేవిధంగా మరికొన్నిచోట్ల కాలువ ఇరువైపులాఉన్నపిచ్చిమొక్కలనురైతులుతొలగిస్తున్నారు. జంజావతి కాలువలోని గుర్రపుడెక్కతొలగింపు పూర్తయితే సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తొలగనున్నాయి. మండలంలోని ఉల్లిభద్ర,సీతా రాంపురం, కొంకడివరం, తులసిరామినాయుడు, వలస,గొల్లవానివలస, గొట్టివలస, గరుగుబిల్లి, పెద్దూరు,గ్రామాలకుచెందినరైతులకు కొంతమేరసాగునీటి ఇబ్బందులు తొలగనున్నాయని ఎంపీపీ రామారావు జడ్పీ వైస్ చైర్మన్



బాపూజీనాయుడులు తెలిపారు.ఇదిలాఉండగాజంజావతి కాలువ ద్వారా మండల పరిధిలోనిఆయా గ్రామాలకుపూర్తి స్థాయిలో సాగునీరు అందిం చేందుకుఉల్లిభద్ర వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు విషయనుఇప్పటికే మాజీ ఉపముఖ్యమంత్రి కురుపా%శీ% నియోజకవర్గ%శీ%శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి కురుపాములో జరిగిన బహిరంగ సభలోముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన మీదట లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలియజేశారన్నారు.

## కంచరపాలెం రోడ్డులో స్ప్రింగ్ డివైడర్స్ ఏర్పాటు



మాధవధార, అక్టోబర్ 15 మేజర్ న్యూస్:– కంచరపాలెం రోడ్డులో స్ప్రింగ్ డివైడర్స్ ఏర్పాటు కంచరపాలెం మెట్టునుండి ఎన్ ఏడి బ్రిడ్జి వరకు ఉన్నటువంటి బి.ఆర్.టి.ఎస్ రోడ్లో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఏ రవిశంకర్ ఆదేశాల ప్రకారం జీవీఎంసీ వారి సహకారంతో కంచరపాలెం మెట్టు జంక్షన్లో, ఊర్వశి , ఐటిఐ , ఇండస్ట్రీల్ , 104 ఏరియా , మర్రిపాలెం, కరాస జంక్షన్ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ ఏడీసీపీ జి శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసీపీ జి రాజీవ్ కుమార్ పర్యవేకచ్చనలో %దీ=ూ% రోడ్డు సెంటర్ రోడ్డులో ట్రాఫిక్ విభజన కోసం స్ప్రింగ్ డివైడర్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ప్రకారం రోడ్డులో వాహనదారులు లైన్ డిసిప్లైన్ పాటిస్తూ ఎవరి దారిలో వారు రోడ్డుకు ఎడమ వైపున ప్రయాణం చేయుటకు, వాహనదారులు వారిముందున్న వాహనాలును ఓవర్ టేక్ లు చేయకుండా ఉండుటకు, జంక్షన్ లలో ట్రాఫిక్ జామ్స్ జరుగకుండా ట్రాఫిక్ ఒక క్రమ పద్ధతిలో వెళ్లేటట్టుగా ఉండుటకు గాను %దీ=ూ% రోడ్లో ఈ స్ప్రింగ్ డివైడర్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని, రోడ్డు కు ఎడమ వైపున వారికీ నిర్దేశించిన మార్గం ద్వారానే వాహనాలు ప్రయాణించాలని ప్రమాదాలుకు గురికాకుండా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడునని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలియజేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో 380 మందికి ఆరోగ్య తనిఖీలు



**కొత్తవలస, అక్టోబర్ 17, మేజర్న్యూస్:**వియ్యంపేట పీహెచ్సి పరిధిలో రామలింగాపురం సచివాలయం లో చీడివలస, సుందరయ్యపేటలో జగనన్నఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్యశిభిరం లో 380 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డా " గోపాలకృష్ణ, సీతల్ వర్మ తెలిపారు. సర్పంచ్ నెక్కల గౌరీనాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు సెక్రటరీ బి. సత్యవతి తెలిపారు. జగనన్న సురక్ష క్యాంపు కి ముఖ్య అతిధి గా శృంగవరపుకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఎమ్. ఎల్. ఏ. మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్మోహనరెడ్డి విద్య, వైద్యానికి ప్రాముఖ్యత ఇచ్చారని, నిరుపేద ప్రజలు కి ఇంటి వద్దకే వైద్య పరీక్షలు, వైద్య సేవలు, మందులు, స్పెషలిస్ట్ డాక్టర్స్ సేవలు అందివ్వడం జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.నవరత్నాలు తో పాటు అభివృద్ధి, సంక్షేమం చేయడం ముఖ్య మంత్రికి రుణపడి ఉంటామని తెలిపారు.ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి,వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపీడీఓ వై. పద్మజ,మాజీ ఎంపీపీ జి. శివ, ఎంపీటీసీ లెంక వరహాలు మండల వై సి పి నాయకులు ఒబ్బినా నాయుడు, మీలాస్త్రి అప్పారావు,,మాజీ ఎంపీపీ గోరపల్లి శివ,వై. సి. పి. నాయకులు ,ఒబ్బినా నాయుడు,మీలాస్త్రి అప్పారావు, పిఎస్ఎన్ పాత్రుడు , డి. టీ. రమేష్ %వీ.జు ా%. బి.శ్రీనివాసరావు, చీడివలస సర్పంచ్ చలుమూరి అప్పలనాయుడు,వైద్య శిభిరాలను అంగన్వాడీ ఫుడ్ స్టాల్స్, సందర్శించారు.డాక్టర్స్ తనిఖీ చేసే గది, ల్యాబ్ టెస్ట్, ఓపీ,, బీపీ, షుగర్, హెచ్. బి. టెస్ట్ చేసే గది, మందులు ఇచ్చు గది సందర్శించారు. జగనన్న సురక్ష మందులు బ్యాగ్స్ ఫోల్డర్స్, రోగులకు %మీూా% అందజేశారు .బీపీ, షుగర్, హెచ్. బి. డెంగీ, మలేరియా,టీబీ,యూరిన్ పరీక్షలు చేసి తనిఖీ చేసి ఉచితంగా మందులు అందజేసీ నట్లు తెలిపారు.అంగన్వాడీ ఫుడ్ స్టాల్ ని సందర్శించారు .జనరల్ ఓపీ –165 మందికి, గైనిక్ 76 మందికి, చిన్న పిల్లలు కి 74 మందికి 65 మందికి, కంటి తనిఖీలు తనిఖీ చేసినట్లు తెలిపారు. 5 గురుకి వై. ఎస్. ఆర్. కంటి వెలుగు కంటి అద్దాలు అందించారు.12 మందిని రిఫరల్ పంపినట్లు తెలిపారు. కంటి సమస్యలు 4,%జుచీ% –3,గైనిక్ 5, మందిని రిఫరల్ చేసినట్లు తెలిపారు అంగన్వాడీ వర్కర్స్ ఫుడ్ స్టాల్ ఏర్పాట్లు చేసారు. గైనిక్ డాక్టర్ ఎన్. జ్యోత్స్న, జనరల్ సర్జన్స్ సాయి తేజా రెడ్డి, బి. శ్రీనివాస్,జనరల్ ఫిజిషియన్స్ , డా " సీతల్ వర్మ, డా " ఇ. గోపాలకృష్ణ ,కంటి డాక్టర్ పి. రామలక్ష్మి, పీహెచ్ సి సిబ్బంది,, లు,ఏ. ఎన్. ఎమ్స్,ఆశ వర్కర్స్,సచివాలయ సిబ్బంది, గృహ సారదులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఏపీఇంజనీరింగ్ ఉద్యోగులసంఘంలో గౌరునాయుడుకు చోటు



**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్:** రాష్ట్రనీటిపారుదల శాఖ రహదారుల భవనముల శాఖ పబ్లిక్ హెల్త్ పంచాయతీరాజ్ మున్సిపల్ ఉద్యోగులసంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వారాడ గౌరునాయుడు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ, రహదారులు భవనం శాఖ, పబ్లిక్ హెల్త్ పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలను ఇటీవల నిర్వ హించారు. ఈ మేరకురాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షులుగాకె.కలందర్ నుఎన్నుకోగా,తోటపల్లి పాత రెగ్యులేటర్ నీటిపారుదల శాఖలో ఐజిగా పనిచేస్తున్న వారాడగౌరునాయుడునుప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి గౌరునాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల సంఘమును మరింత బలోపేతం చేసేందుకు అలాగే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జగనన్న ఆరోగ్యసు రక్ష కార్యక్రమం

**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును సంతోషపురం గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్నామని ఎం.పి.డి. ఓజి. పైడితల్లితెలిపారు. ఈమేరకుస్థానికవిలేఖరులతోమా ట్లాడారు. ఈకార్యక్రమమును మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగా నిర్దేశించిన ప్రకారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించేందుకు వారంరోజులు ముందుఇంటింటికీ వెళ్లి ప్రజలఆరోగ్య అవసరాలను గుర్తించడం, అవసరమైనవారికి గ్రామాల్లోనే ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించడం,పెద్ద ఆస్పత్రు లకు సిఫారుసు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్యసురక్షప థకాన్నిరూపకల్పన చేశారని వెల్లడించారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగాగ్రామ సచివాల యాలపరిధిలోనివాలంటీర్లువారిపరిధిలోనిఅన్నికుటుం బాలనుసందర్శించాలన్నారు. ఇంట్లోఆరోగ్యసమస్యలుఉ న్నవారిని గుర్తించి ఏఎన్ ఎంలు,క్లస్టర్ హెల్త్ ఆఫీసర్లకు సమాచారం అందజేయ నున్నారనిచెప్పారు. ఈశిబిరా లుజరిగే సమయానికి అందరి ఆరోగ్యనివేదికలను ఏఎన్ ఎంలు,సీహెచ్వోలు సిద్ధం చేస్తారని ఎం.పి.డి. ఓపైడి తల్లి తెలిపారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పూజలు



**వి మాడుగుల అక్టోబర్ 17, మేజర్న్యూస్:** మాడుగుల మండలంలోని రెండవ మేజర్ పంచాయతీ అయినా కేజేపురం జంక్షన్ లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి మంగళవారం భక్తులు పంచామృతములతో ఘనంగా అభిషేకించారు. ప్రతి మంగళవారం కూడా ఇక్కడ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి పంచామృతములతో అభిషేకములు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రామ కొండలరావు తెలిపారు.

## నాగూరులో ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు



**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్న్యూస్:** మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శ్రీ నవదుర్గాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలనుఘనంగా నిర్వహిస్తు న్నారు. ఈమేరకు మూడవరోజుఅయిన మంగళవారంశ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నాగూరు గ్రామంలో నిర్వహిస్తున్నశ్రీ నవ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భముగా ప్రత్యేకపూజాకార్యక్రమాలనుదేవిఉపాసకులుపన్నీరు. పుండరీగురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారు. ఈసందర్భంగాగ్రామపంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి. శిరీషాతో పాటువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డికురి మినాయుడు,కేతిరెడ్డిఅచ్యుతరావు,తదితరులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్న్యూస్:** రాష్ట్రపౌ రగ్రంథాలయ సంస్థ సంచాల కులుప్ర సన్న కుమార్ ఆదేశా లమేరకు గ్రంథాలయాల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమా లను సద్వినియోగం చేసుకో వాలని గరుగుబిల్లి శాఖ గ్రంథా లయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు కోరారు. మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు దసరా సెలవులుసందర్భముగా మంగళవా రంపలుకార్య క్రమాలను నిర్వహిం చారు. ఈసందర్భముగాశాఖ గ్రంథాలయం నిర్వాహకులుమధు సూదనరావు మాట్లాడు తూఈనెల24వతేదీ వరకు విద్యార్థులకుపుస్తక పఠనం, స్టోరీటెల్లింగ్,తో పాటు ఆటల పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు .గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ఉపయోగపడేపలు రకాల పుస్తకాలను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పలుకార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# గృహ నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**- పీవో కల్పనకుమారి**



**సీతంపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** గృహ నిర్మాణాలలో పురోగతి పెంచాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. మంగళవారం హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులను వేగవంతం చేయాలని అన్నారు. లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లే అవుట్లలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని పీఆర్, ఆర్ డబ్ల్యుయస్ అధికారులకు సూచించారు. పూర్తి అయిన పనుల యొక్క బిల్లులను వెంటనే అప్ లోడ్ చేయాలని సూచించారు. ఇంకా ప్రారంభం కానీ పనులను ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ మోహనరావు, ఏఈలు, ఆర్ డబ్ల్యుయస్ డీఈ ఢిల్లీశ్వరరావు, పీఆర్ డీఈ లోకనాథం ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణి సద్వినియోగం చేసుకోండి

**పీఓ కల్పనా కుమారి**



**సీతంపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** బాషా వాలంటీర్ లకు ఆశ్రమ పాఠశాల సీతంపేటలో 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని దీప ప్రజ్వలన చేసి కల్పనా కుమారి ఐఏఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీ డి ఏ సీతంపేట వారు మంగళవారం ప్రారంభించారు. 1 వ తరగతి సవర భాషా పుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈ శిక్షణనువి నియోగం చుకొని విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సర్వశిక్ష శ్రీకాకుళం నుండి ప్లానింగ్ ఆఫీసిసర్ శోభా రాని హాజరు అయ్యారు కోర్స్ డైరెక్టర్ ఏ.లిల్లీ రాణి, ఏ ఎం ఓ పి .కోటి బాబు, సీఎంఓ చిరంజీవులు,డీఆర్పి ఎల్.రవి, కైలసరావు బాలా కుమార్, బెన్నదు, మరియు సవర భాషా వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**గజరాయన వలస ఎంపిటిసి పాలవలస గౌరు**



**బాడంగి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో గలడొంకినవలస సచివాలయం పరిధిలో ఆర్ బి కే కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో ఆంజనేయులు టీం ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంలో గజరాయని వలస ఎంపిటీసీ మరియు రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ జన రల్ సెక్రటరీ పాలవలస గౌరు మాట్లాడు తూ ఈ వైసీపీ ప్రభుత్వం గ్రామా లలో ప్రజల ఆరోగ్యం పూర్తిగా పాడైన తరువాత ఇలాంటి హెల్త్ క్యాంపు లు నిర్వహించడం కంటే ముందుగానే ప్రభుత్వం మరియు అధికా రులు ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండటం కోసం నిధులు కేటాయించి కాలు వలు, క్లీనింగ్, పరిశుద్ధమైనడ్రింకింగ్ వాటర్ ప్రజలకు అందించడం గ్రా మాల్లో దోమల నివారణ కోసం దోమల మందులు పిచికారీ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించి ప్రజలు ఆరోగ్యం కాపాడాలని ఆయన కోరారు.

# జగనన్న ఆరోగ్య శిబిరాలను ఏర్పాటుకు చర్యలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు కు చర్యలు చేపట్టారని, ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చింతపల్లి సచివాలయం పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మంగళవారం సందర్శించారు. శిబిరంలో వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే బడ్డుకొండ అడిగి తెలుసుకున్నారు. ఏడు రకాలు వ్యాధులకు సంబంధించిన పరీక్షా కేంద్రాలను కూడా సందర్శించడంతోపాటు ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అన్నారు. చేస్తున్న జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలను ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ విద్యకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపీపీ చంటి రాజు, సి ప్రతినిధి మహంతి జనార్దన్ రావు, సర్పంచ్ బర్రి ముసలి, తాసిల్దార్ భాస్కరరావు, ఎంపీడీవో రాధిక, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పన్న, నాయకులు అప్పుడు దొర, దాసు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు నిధులు..

# కాలువ మరమ్మతులకు ఇక చెల్లు



**తెర్లాం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోగల పాములవలసలో గడపగడపకు నిధులు వెచ్చించి పక్కా కాలువ పనులుకు శ్రీకారం చుట్టారు ..సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు దగ్గరుండి పనులు నాణ్యత లోపించకుండా జరిగేటట్లు పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో ముమ్మరంగా కాలువ పనులు చేపట్టారు .. గత కొన్నేలుగా కాల్వాలు విరిగిపడి వర్షం నీటికి చెత్తాచెదారాల రోడ్డుపై నుండి ఏరులా సాగి వర్షపు నీరు ప్రవహించిన మురికి నీరు ప్రజలకు దుర్గంధం తలపించాయి .. కొన్నిచోట్ల కాలువలు విరిగిపడిపోవడంతో నీరు కాలువ నుంచి ప్రవహించకపోవడం తద్వారా ఆ చెత్తనీరు కొంతమంది ఇళ్లల్లోకి వెళ్లిపోయి దుర్గంధములో కొట్టుమిట్టాదేవారు. అయితే ప్రభుత్వం ఇటీవల గడపగడప కార్యక్రమం చేయడంతో పరిస్థితిని సర్పంచ్ ఎమ్మెల్యే ఎస్ వి. చినప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెనువెంటనే స్పందించి కాలువ మరమ్మత్తులకు 10 లక్షలు ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా మంజూరు చేయించడం తో పనులు ప్రారంభించామని సర్పంచ్ ఈశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అయితే గ్రామానికి ఇంకా కొన్నిచోట్ల పనులు చేయాల్సి ఉందని వాటికి నిధులు మంజూరు కోసం ప్రయత్నం చేస్తున్నానని అవి కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఏది ఎలా ఉన్నప్పటికీ ఇకపై వీధులు శుభ్రంగా ఉంచాలని వర్షం నీరు వాడికి నీరు నేరుగా కాలువల నుంచి బయటకు వెళ్లాలా ప్రజల సహకరించాలని ఆయన కోరారు.

# బాడంగి గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



**బాడంగి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** బాడంగి గ్రంథాలయం కు బాడంగి గ్రామ పెద్ద వీధికి చెందిన టి. మణికంఠ తన మిత్రులతో కలసి సుమారుగా 5000 విలువ గల వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ కు మంగళవారంఅందించారు ఈ సందర్భంగా పెద్ద వీధికి చెందిన మణికంఠ తన మిత్రులు మాట్లాడుతూ బాడంగి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే మా లాంటి యువతకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని మా వంతుగా మా గ్రంథాలయానికి ఏదైనా చేయాలి అనే ఉద్దేశంలో మా మిత్రులందరం కలిసి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందించడం మాకు ఎంతగానో ఆనందంగా ఉంది అని వారు అన్నారు. ఈ సందర్భంగా పుస్తక వితరణ కార్యక్రమంలో పాల్గొన్న పిండ్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు వై. రవి బాబు మాట్లాడుతూ బాడంగి గ్రంథాలయంలో చదువుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కొలువులు సాధించడమే కాకుండా మనకు అన్ని విధాలుగా సేవలు అందించిన గ్రంథాలయానికి నిరుద్యోగ యువతకు ఉపయోగ పుస్తకాలు అందించిన యువతను అభినందించారు బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ బాడంగి గ్రంథాలయాన్ని ఉపయోగించు కోవడం మే కాకుండా మా గ్రంథాలయం అనే భావంతో మా వంతుగా ఏమైన చేయాలి అనే ఉద్దేశంతో పోటీ పరీక్షలకు ఉపయోగాడే పుస్తకాలు గ్రంథాలయానికి అందించిన యువతకు బాడంగి గ్రంథాలయం తరుపున ధన్యావాదాలు తెలిపారు బాడంగి గ్రంథాలయంలో అందరి కి కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది అందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మీరు నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలు చాధించడంలో బాడంగి గ్రంథాలయం తన వంతు బాధ్యత నిర్వహిస్తుంది అని తెలిపారు.

# ఆరోగ్య సురక్ష యోజన పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య సురక్ష యోజన పథకం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు కోరారు. ఈమేరకు మంగళవారం బొబ్బిలి మండలం కమ్మవలస గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే శంబంగి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపులో వైద్య సేవలు అందుకున్న వారి యొక్క స్పందనని తెలుసుకొని ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదవాడి ఆరోగ్యానికి ఎంత ఖర్చైనా భరిస్తుందని చెప్పారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా వసుంధర, ఎంపిడిఓ రవికుమార్, ఈఓపిఆర్డి అల్లు భాస్కరరావు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ చాంపియన్షిప్ పోటీల్లో పాచిపెంట యువకుడు ప్రతిభ..



పాచిపెంట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ : తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15,16,17 వ తేదీల్లో జే.ఎన్. స్టేడియం వరంగల్ లో నిర్వహించిన 34 సౌత్ జోన్ జూనియర్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాచిపెంట యువకుడు మల్లు హరీష్ ప్రతిభ కనబరిచాడు, 3000 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం సాధించి కాంస్య పతకం పొందాడు, హరీష్ కు కోచ్ నేతేటి శేఖర్ కు మండల ప్రజలు పలువురు అభినందనలు తెలియజేశారు.

### ధర్మాన కృష్ణదాస్ ను కలిసిన శ్రీశైన కార్పొరేషన్ చైర్మన్ డి.పి దేవ్.



నరసన్నపేట అక్టోబర్ 17 (మేజర్ న్యూస్ ): నరసన్నపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు,నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన రాష్ట్ర శ్రీసైన కార్పొరేషన్ చైర్మన్ డి.పి దేవ్, శ్రీసైన సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలందరి ఆరోగ్య రక్ష.

### - ఎంఈఓ ఉప్పాడ శాంతారావు.



నరసన్నపేట అక్టోబర్ 17 (మేజర్ న్యూస్): నరసన్నపేట మండలం దూకలపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సందర్శించిన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు. ప్రజలందరి ఆరోగ్య రక్ష జగనన్న సురక్ష, ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని దీనిని అందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎంఈఓ అన్నారు. అనంతరము దూకలపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల నాడు నేడు పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్వాహకులకు సూచించిన ఎంఈఓ శాంతారావు, ఈ కార్యక్రమంలో సర్పంచ్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి.



నరసన్నపేట అక్టోబర్ 17 (మేజర్ న్యూస్): నరసన్నపేట మండలం ఉర్లాం మేజర్ పంచాయతీ కుమ్మరిపేట గ్రామంలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. వివరాల్లోకి వెళితే కుమ్మరి పేట గ్రామానికి చెందిన గొర్లె త్రినాథ్, భార్య గొర్లె శ్రీదేవి(30) సోమవారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతి చెందిన శ్రీదేవికి కుమారుడు సోహిత్ (8) కుమార్తె సుస్మిత(6) ఉన్నారు. శ్రీదేవిది సహజ మరణం కాదని, హత్య చేశారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి సరస్వతి, మేనమామ మల్లేశ్వరరావు. సంఘటనా స్థలాన్ని ఎస్పీ జి.ఆర్ రాధిక, నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. ప్రసాదరావు పరిశీలించారు. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియవలసిఉంది.

# గుప్పెడు బాదంతో ప్రోటీన్ సమస్యకు చెక్ పెట్టండి

విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్న్యూస్ 2023: మన శరీరం సక్రమంగా నడవాలంటే తీసుకునే ఆహార పదార్థాలలో ప్రోటీన్ (మాంసకృత్తులు) తప్పనిసరిగా ఉండాలి. ఒక సర్వే ప్రకారం భారతీయులలో 73 శాతం మంది సరిపడినంత ప్రోటీన్ తీసుకోవడం లేదని తేలింది. 90 శాతం మందికి దీని అవశ్యకతపై అవగాహన లేదు. ఆహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు 'ఆల్మండ్ బోర్డు ఆఫ్ కాలిఫోర్నియా' ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని తాజ్ గేట్వేలో మంగళవారం 'భారతదేశం ప్రోటీన్ సమస్య – సహజ దృక్పథం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రోటీన్ ఏ విధంగా సమకూర్చుకోవాలో అనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఆరోగ్య సంరక్షణలో దీని పాత్రపై కొన్ని సూచనలు చేశారు. భారతదేశంలో చాలా మంది సరిపడినంత ప్రోటీన్ తీసుకోవడం లేదని గుర్తించారు. ప్రతి వ్యక్తి శరీర బరువులో కిలోగ్రాముకు రోజూ సగటున 0.8 గ్రాములు తీసుకోవాలని సూచించారు. అయితే, భారతీయులు సగటున శరీర బరువులో కిలోగ్రాముకు 0.6 గ్రాములు మాత్రమే తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ ఆహారంలో ప్రోటీన్ చేర్చినట్లయితే శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. మాంసకృత్తులకు సప్లిమెంట్ గా ఉన్న వాటిని తీసుకోవడం కంటే సహజసిద్ధమైన వాటిని తీసుకోవడం మంచిదన్నారు. మాంసకృత్తులు అధికంగా ఉండే వాటిలో పప్పు దినుసులు, విత్తనాలు, సిరి ధాన్యాలు, గుడ్లు, చికెన్, చేపలు ఉన్నాయన్నారు. మొక్కలు ఆధారిత మాంసకృత్తులు తీసుకోవాలనుకునే వారి కోసం సోయాబీన్స్, పప్పు దినుసులు, విత్తనాలు, బాదం పప్పు ఉన్నాయన్నారు. 30 గ్రాముల బాదం పప్పు నుంచి 6.3 గ్రాముల మాంసకృత్తులు లభిస్తాయన్నారు. బాదంలో జింక్, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ ఈ, విటమిన్ బీ2 ఉంటాయని చెప్పారు. మాంసకృత్తులు లేకపోవడం వల్ల శాకాహారులు బరువు పెరిగిపోతారని, జీర్ణం చేసుకునే శక్తి ఉండదని ఒక అపోహ ఉందన్నారు. మాంసకృత్తులు వల్ల బరువు తగ్గుతారని, కండరాల శక్తి పుంజుకుంటుందని తెలిపారు. భారతదేశంలో చాలా కుటుంబాలు మాంసకృత్తుల ప్రాధాన్యతను గుర్తించడం లేదని మరొక సర్వేలో వెల్లడైందన్నారు. సమతుల్య ఆహారం కోసం మాంసకృత్తుల ప్రాధాన్యతను తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెలబ్రిటీ, ఫిట్నెస్ కోచ్ సుచేతా పాల్ మాట్లాడుతూ ఒక ఫిట్నెస్ నిపుణురాలిగా డైట్ అనేది నా జీవితంలో ప్రాధాన్యత అంశమన్నారు. కండరాల పెరుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి ప్రోటీన్లు కారణమని గుర్తించానన్నారు. ప్రతిరోజు ఆహ్లాదంగా ఉండటానికి బాదం తీసుకుంటానని చెప్పారు. ఆకలి లేకుండా చేయడానికి బాదం తోడ్పడుతుందన్నారు. స్నాక్స్ గా వీటిని తీసుకుంటానని తెలిపారు. మంచి శరీర ఆకృతి కోసం వీటిని తింటానన్నారు. ఏ విధమైన మాంసకృత్తులు తీసుకోవాలన్న దానిపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సమిష్టి కృషి వల్ల మనం మాంసకృత్తుల సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. కాలిఫోర్నియాలోని బాదంపప్పులు సహజమైన, ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా కాలిఫోర్నియాలోని 7,600 కంటే ఎక్కువ బాదం సాగుదారులు, ప్రాసెసర్ల తరఫున మార్కెటింగ్, వ్యవసాయం, ఉత్పత్తికి సంబంధించిన అన్ని అంశాలకు దాని పరిశోధన ఆధారిత విధానం ద్వారా బాదంను ప్రోత్సహిస్తుంది, వీటిలో చాలా వరకు బహుళ తరాల కుటుంబ కార్యకలాపాలు ఉన్నాయి. 1950లో స్థాపించబడింది. కాలిఫోర్నియాలోని మోడెస్టోలో స్థాపించబడింది. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా అనేది యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ పర్యవేక్షణలో పెంపకందారు, అనుమతి చేసిన ఫెడరల్ మార్కెటింగ్ ఆర్డర్ను నిర్వహించే ఒక లాభాపేక్ష లేని సంస్థ.

### జగనన్న కాలనీ అక్రమాలుపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు



పాచిపెంట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: పాచిపెంట జగనన్న కాలనీలో అర్హులకు అన్యాయం జరిగిందని వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు స్థానిక సచివాలయ కన్వీనర్ మజ్జి వెంకట రావు ఫిర్యాదు చేశారు. సోమవారం నాడు పార్వతీపురంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమ%శీ%లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. నిరుపేదలకు నీడను కల్పించే%శీ%దుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు స్థలాలు, ఇల్లు మంజూరు చేశారు. అయితే స్థానిక నాయకులు కొంతమంది అవినీతి,అక్రమాలకు పాల్పడి నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వారి దగ్గర నుంచి లాక్కున్నారని తెలిపారు. తన సొంత మనుషుల పేర్లతో స్థలాలు కబ్జా చేసి అర్హులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. కొంతమంది జగనన్న కాలనీలో డూప్లెక్స్ ఇల్లు నిర్మాణాలు చేపడుతూ పేదల కడుపు కొట్టారు. వైసిపి పార్టీకి చెందిన నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరించి అర్హులకు అన్యాయం చేశారని జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. సచివాలయం కన్వీనర్ మజ్జి వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించి కాలనీలో సర్వే జరిపించి, అవినీతిపై సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

### ఆరోగ్యశ్రీయాప్ డౌన్లోడ్ ను పరిశీలించిన అధికారులు

గరుగుబిల్లిఅక్టోబర్ 17మేజర్ న్యూస్: ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని ఆరోగ్యసిబ్బంది త్వరితగతినపూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవోనాలి.అర్జునరావు,మండల ఈ.ఓ.పి. ఆర్. డి.లెంక. గోపాలరావులు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ కార్యక్రమమును మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఏవో అర్జునరావు,ఈవోపీఆర్డి గోపాలరా వులుమాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యశ్రీ యాప్ లో డౌన్ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందన్నారు.ఈమేరకు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గాఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దూరు గ్రామ సచివాలయ కార్యదర్శి బిడ్డిక. సుభద్ర,గరుగుబిల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంసిబ్బంది చింతాడ ఉదయకుమారి, వాలంటీర్లు మద్రాపు నాగభూషణరావు,తదితరులు పాల్గొన్నారు.

### సీసీటీవీల కోసం వెస్ట్రన్ డిజిటల్ పర్పుల్ పోర్ట్ఫోలియో తప్పనిసరి

విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్న్యూస్ 2023: 2028 నాటికి 20.9 శాతం సీఏజీఆర్ అంచనాలతో భారతీయ సీసీటీవీ మార్కెట్ వృద్ధి చెందుతోందని, స్మార్ట్ సిటీలు, సమర్థవంతమైన పాలనపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని మోర్డోర్ ఇంటెలిజెన్స్ నివేదిక తెలిపింది. ఈ వ్యవస్థల సామర్థ్యాన్ని నిర్ధారించడం అనేది సరైన నిల్వ పరిష్కారాన్ని ఎంచుకోవడంపై ఆధారపడి ఉంటుంది. సీసీటీవీ సిస్టమ్ల కోసం నిల్వ పరిష్కారాన్ని ఎంచుకున్నప్పుడు, అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. ఉదాహరణకు, చురుకైన నిర్వహణ హెచ్చరికలతో కూడిన డబ్ల్యూడీ పర్పుల్ మైక్రో ఎస్డీ కార్డ్ వంటి విపరీతమైన వాతావరణ పరిస్థితులను తట్టుకోవడానికి, నిర్వహణ, పనికిరాని సమయాన్ని తగ్గించడానికి అధిక ఓర్పుతో ఎంపికలను ఎంచుకోవాలి. ఈ సిస్టమ్ల సామర్థ్యాన్ని నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మరొక నిల్వ పరిష్కారం స్మార్ట్ వీడియో సర్వైలెన్స్ హార్డ్ డిస్క్ డ్రైవ్ల (హెచ్డీడీలు) ఉపయోగం. ఈ ప్రత్యేకమైన హెచడీడీలు 24/7 మానిటరింగ్ రికార్డింగ్ ప్రత్యేక డిమాండ్లకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఇవి ప్రామాణిక హెచ్డీడీల కంటే విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. డబ్ల్యూడీ పర్పుల్ మైక్రో ఎస్డీ కార్డ్ నిఘా హెచ్డీడీ సమగ్రమైన, సమర్థవంతమైన వీడియో నిఘా నిల్వ పరిష్కారాన్ని రూపొందించడానికి కలిసి పని చేస్తాయి. స్మార్ట్ వీడియో నిఘా ద్వారా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం, సెంట్రల్ స్టోరేజ్ కోసం హెచ్డీడీ వంటి నిల్వ పరిష్కారాలకు ప్రాధాన్యత ఇవ్వండి. వెస్ట్రన్ డిజిటల్ డబ్ల్యూడీ పర్పుల్ ప్రో హెచ్డీడీ 22టీబీ మోడల్ వంటివి, ఈ ప్రయోజనం కోసం ఒక బలమైన పరిష్కారాన్ని అందిస్తాయి. ఈ నిఘా హెచ్డీడీ 24/7 బహుళ-స్ట్రీమ్, బహుళ-కెమెరా వినియోగం డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడ్డాయి. నిఘా హెచ్డీడీ లతో సెంట్రల్ స్టోరేజ్తో పాటు, ఆన్-కెమెరా స్టోరేజ్ కోసం కార్డ్లను ఉపయోగించడాన్ని పరిగణించండి. ఈ కార్డ్లు 24/7 మల్టీ-స్ట్రీమ్, మల్టీ-కెమెరా ఉపయోగం కోసం కూడా రూపొందించబడ్డాయి. అవి వ్యక్తిగత కెమెరాలు లేదా నెట్వర్క్ వీడియో రికార్డర్లలో స్థానిక నిల్వ ఎంపికను అందిస్తాయి, క్లిష్టమైన ఫుటేజీకి శీఘ్ర ప్రాప్యతను అందిస్తాయి.

## బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలి

అనకాపల్లి, మేజర్ న్యూస్:బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి అన్నారు. డి.ఆర్.డి.ఎ మీటింగ్ హాలులో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. తొలుత బాల్య వివాహ రహిత సమాజానికి పాటుపడతామని స్వయం సహాయక సంఘాలు ప్రతిజ్ఞ చేశారు.సీడ్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో గ్రామాలు, మండలాలు, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహల వలన జరిగే దుష్పరిణామాలు తెలిపారు. అమ్మాయి కి 18 ఏళ్ళు, అబ్బాయి కి 21 ఏళ్ళు నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. అంతకుముందు కొవ్వొత్తులతో ర్యాలీలు జరిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి పూర్ణిమా దేవి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలోనే అభివృద్ధి

## - తూర్పు సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ - కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

ఆరిలోవ, అక్టోబర్17, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 13వవార్డు లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండవ రోజు స్థానిక కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎం పి,ఎంవివి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. సంక్షేమ పరిపాలన దిశగా ప్రతి ఒక్కరు సంక్షేమ పాలనలో ఆనందంగా ఉన్నారని తెలిపారు అదే విధంగా రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకొనుటకు ప్రతి ఒక్కరూ వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించే దిశగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది



ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష, సచివాలయ కన్వీనర్లు కాకర గోవింద్ , నందిక బేబీ, వంకర బాబురావు, బి. వెంకటరెడ్డి, భాస్కర్, వాలంటీర్లు జీవీఎంసీ అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్‌ను పరిశీలించిన అధికారులు



గరుగుబిల్లిఅక్టోబర్ 17మేజర్ న్యూస్: ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని ఆరోగ్యసిబ్బంది త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవోనాలి. అర్జునరావు,మండల ఈ.ఓ.పి. ఆర్. డి.లెంక. గోపాలరావులుఅన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ కార్యక్రమమును మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఏవో అర్జునరావు,ఈవోపీఆర్డి గోపాలరావులుమాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యశ్రీ యాప్ లో డౌన్ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందన్నారు. ఈమేరకు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గాఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరు గ్రామ సచివాలయ కార్యదర్శి బిడ్డిక. సుభద్ర,గరుగుబిల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంసిబ్బంది చింతాడ ఉదయకుమారి, వాలంటీర్లు మర్రాపు నాగభూషణరావు,తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి బాలాలయంలో మన్యు పాశుపతాభిషేకం

అనకాపల్లి, అక్టోబర్ 17. మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి బాలాలయంలో శరన్నవరాత్రులు ఉత్సవాలు భాగంగా మంగళవారం మన్యు పాశుపతాభిషేకం,మన్యు హోమం ఘనంగా నిర్వహించారు. తొలుత కొండూరు రవీంద్ర, ఇంద్ర దంపతులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. దసరా నవరాత్రులు పురస్కరించుకుని గ్రంధి గణేష్ లక్ష్మీ, ఇల్లపు మరిడయ్య ,అప్ప నరసమ్మ , డి నాగ మహేంద్ర ,ఇంద్రజ, అల్లూరి లజపతిరాయ్, నాగజ్యోతి దంపతులు సహకారంతో భారీ అన్నసమారాధన ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వరావు, యనమంద్ర శ్రీనివాసు, అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శతకంపట్టు దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు

అనకాపల్లి, అక్టోబర్ 17. మేజర్‌న్యూస్:స్థానిక గవరపాలెం శతకంపట్టు శివశక్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిపారు. తొలుత వైసీపీ రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొద్దేడ లక్ష్మీ నర్సింహారావు చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యదేవ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీ నరసింహారావు, డాక్టర్ వంగ వంశీ మోహన్ లను ఉత్సవ కమిటీ అధ్యక్షులు పీలా రామచంద్రరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు నాయుడు, 82 వ వార్డు యువ నాయకులు బొద్దేడ కిరణ్, ఆళ్ళ మధు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన భవిష్యత్ కోసం విద్యార్థిదశే కీలకం



భీమునిపట్నం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ : ఉన్నతమైన భవిష్యత్ కోసం ప్రతీ విద్యార్థిని, విద్యార్థి దశ నుండే ప్రణాళికబద్దంగా ప్రయత్నం చేయాలని, అప్పుడే అనుకున్న విజయ లక్ష్యాన్ని చేదించడంలో సక్సెస్ అవు తారని జిల్లా విద్యా శాఖాదికారిణి చంద్రకళ అన్నారు. భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఈ ఓ మంగళవారం సందర్శించి ఇంటర్మీడియట్ విద్యార్థినులతో మాట్లాడారు. దసరా సెలవులను ప్రతీ విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమయంలో ప్రతీ క్షణం కూడా చాలా ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థుల మెరుగైన భవిష్యత్ కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మెరుగైన, ఉన్నత భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేదించాలని అప్పుడే మీకు విద్యను నేర్పిన గురువులకు గాని, తల్లిదండ్రులకు గాని గౌరవమని అన్నారు. పాఠశాలను సందర్శించిన వారిలో అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, జిల్లా ఐ సి డి ఎస్ అధికారిణి, పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్బురపర్చిన అనకాపల్లిలో సురభి మాయాబజార్ నాటక ప్రదర్శన



అనకాపల్లి, మేజర్ న్యూస్:స్థానిక గవరపాలెం కామాక్షి ఆలయం లో దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రైతు భారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సురభి మాయాబజార్ నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అచ్చుత దంపతులు, కోటిపల్లి శ్రీను సంతోష్ కుమారి దంపతుల ఆర్థిక సహకారంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సాయి సంతోషిని నాట్యమండలి (సురభి ) వారి మాయాబజార్ నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ముందుగా వైసీపీ పార్లమెంటరీ పరిశీలికులు దాడి రత్నాకర్ జ్యోతి ప్రజ్వల చేసి నాటకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా సెట్టింగ్ లను మరిపించే విధంగా సురభి వారి నాటక ప్రదర్శనలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు ముత్తుర్తి గంగారావు. వైస్ చైర్మన్ శౌర్యాణ సతీష్, కోశాధికారి తఱుకు రవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, కార్యదర్శి కొమ్మోజి రాజు, కోశాధికారి పొన్నాడ వెంకట నర్సింహ ఆచారి పెదబాబు,కుమార్,విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు పూజలు



అచ్చుతాపురం..మెసయ్యపేట. అక్టోబర్ 17మేజర్ న్యూస్: మండల పరిధిలోని మెసయ్యపేట గ్రామంలో శ్రీ నవదుర్గాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలనుఘనంగా బావాని మాల ధరించిన భక్తులు మెసయ్యపేట శివాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా నవరాత్రులు లో బాగంగా భక్తులు శివాలయం కమిటీ చైర్మన్ ఇల్లపు వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా భజన కార్యక్రమాలు ప్రతి రోజూ జరుపు తుంటామని అయిన తెలిపారు. ఈమేరకు మూడవరోజుఅయిన మంగళవారం(శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మెసయ్యపేట గ్రామంలోనిర్వహిస్తున్న శ్రీ నవ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భముగాప్రత్యేకపూజా కార్యక్రమాలను దేవి గురు బావాని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీలో భక్తులు అధిక సంఖ్యలో దర్శిస్తారు,తదితరులు అమ్మవారికి ప్రత్యేకపూజలునిర్వహించారు. అదేవిధంగా మండలపరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## గొట్టిపల్లిలో భారీ అన్న సమారాధన



ఆనందపురం. అక్టోబర్ 17. మేజర్ న్యూస్ దేవీ నవరాత్రుల్లో భాగంగా గొట్టిపల్లి పంచాయతీ యాతపేటలో వెంకట జగన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భవానీ మాలధారణలో ఉన్న భక్తులు భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అమ్మవారికి పూజలు జరిపి అన్నదానంలో పాల్గొన్నారు. గొట్టిపల్లి చుట్టుపక్కల ప్రాంతాల నుండి సుమారు 2000 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వైకాపా మండల యూత్ అధ్యక్షుడు ఇల్లాపు వెంకట్ జగన్, గొట్టిపల్లి సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, బి. రాజేష్, రవి,,వై. అప్పలరాజు, నర్సింగ్, సత్యం, లక్ష్మీపతిరావు యాతపేట గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## నారా భువనేశ్వరి , నందమూరి రామకృష్ణలకు టీడీపీ రాష్ట్ర బీసీ కన్వీనర్ మళ్ళ సురేంద్ర సంఘీభావం

అనకాపల్లి, అక్టోబర్ 17. మేజర్‌న్యూస్:రాజమండ్రి లోని నారా భువనేశ్వరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆమె తో పాటు నందమూరి రామకృష్ణ లను కలుసుకొని టిడిపి రాష్ట్ర బిసి సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు గురించి అనకాపల్లి పట్టణంలో గత 37 రోజుల నుంచి ఎన్నో నిరసన కార్యక్రమాలు దైవ ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబునాయుడు నాయకత్వం కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అవుతారని, కొండంత ధైర్యంగా ఉండాలని చెప్పినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుకనిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర గవర కార్యవర్గ సభ్యులు శరగడం ధర్మ శంకర్, అనకాపల్లి పార్లమెంట్ గవర



అధ్యక్షులు మళ్ళ లవ కృష్ణ, బిసి నాయకులు పైలా గోపి, రాష్ట్ర గవర కార్యవర్గం సభ్యులు సూరిశెట్టి ప్రసాద్, మళ్ళ వెంకట అప్పల నరసింహమూర్తి, రామోజీ శివ, జొన్నాడ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఉద్యమం




అచ్యుతాపురం అక్టోబర్ 17, మేజర్ న్యూస్..నునపర్తి గ్రామములో అక్టోబర్ 16 –2023 " బాల్య వివాహ రహిత భారత జాతీయ ఉద్యమం"కార్యక్రమంలో భాగంగా 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశం కొరకు సీడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామంలో సాయంకాలం 6:00 నుండి విద్యార్థులు, మహిళలు, పిల్లలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని బాల్యవివాహాలను అంతమొందిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. భారతదేశంలో బాల్యవివాహాలకు చోటు లేదనే సందేశాన్ని అందించేందుకు మరియు అవగాహన కల్పించేందుకు కొవ్వొత్తులతో ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి చుక్క అనురాధ , హేమవర్ధిని రెడ్డి , బాల్ బ్యాడ్మింటన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు, గ్రామ పెద్దలు, సచివాలయ మహిళా పోలీస్ నాగమణి సచివాలయ కార్యదర్శి శివ , అంగన్వాడీ టీచర్ రమణమ్మ, చీపురుపల్లి దేముడు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

## రావడ లో గడప గడప కు మన ప్రభుత్వం



పరవాడ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్:.ప్రతి గడపకు వెళ్లి వారికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ఎమ్మెల్యే అదీప్ రాజ్ వివరిస్తూ రావాడ గ్రామంలో గడప గడప కు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రావాడ పంచాయతీ పరిధిలో జగనన్న ముఖ్యమంత్రి అయినప్పటి నుండి మన ప్రభుత్వం నుండి 31 కోట్ల 34 లక్షల రూపాయలు సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు.. జగనన్న రాసిన లేఖను చూపిస్తూ నాలుగేళ్ళ లో ఆ కుటుంబానికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిన తీరును వివరించారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రతి కుటుంబంతో మాట్లాడుతూ ఇప్పుడు జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై అభిప్రాయం చెప్పమని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , వై.సి.పి నాయకులు కావలి రాజు, అప్పలరాజు, కావలి వాసు, బొద్దపు చిన్నారావు, అశోక్, పల్లా గోవింద్, గంగరాజు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, ఇ ఓ ఆర్ డి రమేష్ నాయుడు, 0 మండల ఇంజనీర్ గండి రామారావు, హౌసింగ్ ఏ ఈ రెడ్డి , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ షణ్ముఖ, ఆర్ఇఎస్ఏఈ శేష సాయి, ఏపీఎం కనకమ్మ, అగ్రికల్చర్ ఏ ఒ చంద్రవతి, విఆర్వో బుజంగ రావు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ రక్షణ

### పి.సి.బి. చైర్మన్ సమీర్ శర్మ

అనకాపల్లి, అక్టోబరు 17, మేజర్ న్యూస్: వ్యర్థాల నిర్వహణతో మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కాలుష్య యంత్రణ సంస్థ (పిసిబి) చైర్మన్ సమీర్ శర్మ చెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రసాయనిక, ఆసుపత్రి వ్యర్థాల నిర్వహణ పూర్తి అవగాహనతో చేపట్టాలన్నారు. ఘన, ద్రవ, రసాయన, ప్లాస్టిక్ వ్యర్థాలను మొదట్లోనే వేరు చేయాలని, ఆసుపత్రులు, లేబరేటరీల వ్యర్థాలను వేరు చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు. సీసాలు, చిరంజీలు, రసాయన బ్యాగులు, ప్లాస్టిక్ లను విడదీసి వాటిలో ఉన్న ప్రమాదకర రసాయనాలను ధ్వంసం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వ్యర్థాలను విడదీసే ప్రదేశాలైన ఆసుపత్రులు మందుల షాపులు లేబరేటరీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా జరుగుతున్నది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో వ్యర్థాల నిర్వహణను గూర్చి డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్ తెలియజేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బిస్వరంజ్ రాజ్, పిసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పక్కాగృహాల నిర్మాణాలుపూర్తికి చర్యలు



గరుగుబిల్లిఅక్టోబర్ 17 మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న ఇల్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా గృహనిర్మాణ శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని కురుపాం గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. మోహనరావు అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి మరుపెంటగ్రామాల్లో పక్కా గృహాల నిర్మాణాలను మండల గృహ నిర్మాణ శాఖ సిబ్బందితో కలిసిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రస్తుతం 108 పక్కా గృహాలనిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అదేవిధంగా నవరత్నాల్లో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో 541 పక్కా గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ మేరకుపక్కాగృహాల నిర్మాణాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయనున్నామని పేర్కొన్నారు. కొత్తపల్లి,మరుపెంట గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మాణం జరుగుతున్న పక్కాగృహాలను కేంద్ర బృందం సభ్యులు త్వరలోనేపరిశీలించచడంజరుగుతుందన్నారు. ఈపరిశీలనలో మండల గృహ నిర్మాణశాఖ ఏ.ఈ వంగపండు అఖిల్ నాయుడు,వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల.భాస్కరరావులువున్నారు.

## 72వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక అక్టోబర్ 17, మేజర్ న్యూస్:72వ వార్డు లో వార్డ్ ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్(వాసు) ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథులు గా విచ్చేసి 74.8 లక్షల వ్యయంతో రోడ్డు, డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసారు. ఉడా కాలనీ 19.8 లక్షలు, చిన్న గంట్యాడ 30 లక్షలు, సుందరయ్య కాలనీ 15లక్షలు, అఫీషియల్ కాలనీ 10 లక్షలు శంకుస్థాపన శిలాఫలకమును నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి బాటలో నడిపేందుకు తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ సింహాచలం, వార్డు కార్పొరేటర్ స్టాలిన్, రామిరెడ్డి, కుమార్ సాయి, వాసవి నాయుడు, మధు, దేవిడ్, మధుసూదన్ రెడ్డి, దీప్తి, విజయ, ఆదిలక్ష్మి, హేమలత, వరలక్ష్మి, జానకమ్మ,



కృష్ణ, చందు, రమేష్ మరయు కాలని పెద్దలు, వైస్సార్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, జీవీఎంసీ,సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల్లో ఒకటైన నాగవంశీయులు



భీమునిపట్నం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: నాగవంశీయులు మరింత వృద్ధిలోకి రావాలని,బీసీ కులాల్లో ఒకటైన నాగవంశీయులు ఉన్నతపదవులు అధిరోహించాలని నాగవంశీయుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ తల్లిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బొద్దు అప్పల నాయుడు తెలిపారు. మంగళవారం భీమిలిలో నిర్వహించిన నాగవంశం ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ తల్లి వారాలకు విశాఖ జిల్లా నాగవంశం జెఏసి ఆహ్వానం మేరకు విచ్చేసిన అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేసారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేసారు. వేలాదిగా భక్తులు మరిడిమాంబ తల్లిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు, నిర్వాహకులకు నాగవంశం కార్పొరేషన్ చైర్పర్సన్ బొద్దు అప్పలకొండమ్మ, అప్పలనాయుడు దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.

## బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలి

### డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి

అనకాపల్లి, మేజర్ న్యూస్:బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభారాణి అన్నారు. డి.ఆర్.డి.ఎ మీటింగ్ హాలులో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. తొలుత బాల్య వివాహ రహిత సమాజానికి పాటుపడతామని స్వయం సహాయక సంఘాలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహల వలన జరిగే దుష్పరిణామాలు తెలిపారు. అమ్మాయి కి 18 ఏళ్ళు, అబ్బాయి కి 21 ఏళ్ళు నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి పూర్ణిమా దేవి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు భారత జాతీయ ఉద్యమం" 2050 నాటికి బాల్య దేశం కొరకు రహిత భారతదేశం కొరకు అనకాపల్లి జిల్లా నందు సీడ్ స్వచ్ఛంద సంస్థ వారు మండలాల్లో, గ్రామాల్లో,కాలేజీ నందు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో కాలేజీ స్టూడెంట్స్, మహిళలు, పిల్లలు, మండల స్థాయి అధికారులు, జిల్లాస్థాయి అధికారులు, మండల అధ్యక్షులు,అనేకమంది పాల్గొని బాల్యవివాహాలను అంతమొందిస్తామని ప్రతిజ్ఞలు చేశారు. సూర్యాస్తమయం తర్వాత కొత్త భారతదేశంలో బాల్య వివాహాలకు చోటు లేదనే సందేశాన్ని అందించేందుకు వేలాది మంది ప్రజలు కొవ్వొత్తులతో ర్యాలీలు చేశారు, విద్యార్థులు, గ్రామస్తులు, నాయకులు, అనేకమంది ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో గల పాల్తేరు భీమవరం బాడంగి కోడూరు గ్రామాల్లో మంగళవారం విజయనగరం జిల్లా ప్రకృతి వ్యవసాయం డీపీఎం ఆనంద్ రావు వ్యవసాయ పొలాలు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ పెట్టుబడుతూ అధిక పంట దిగుబడి సాధించవచ్చునని ఆయన అన్నారురైతులకు పురుగులు .తెగులు గురించి గట్టుపై మొక్కల గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు రైతులంతా గట్టులపై మునగ మొక్కల నాటాలని చెప్పారు ప్రతి ఒక్క రైతును ప్రకృతి వ్యవసాయం చేయమని భూమి బాగుంటే ఆరోగ్యాలు బాగుంటాయని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటుఎన్ఎఫ్ఏ శాఖ అధికారిని మరియు ఏమిటి సందేశ్ నాయుడు వీర సాగరం యూనిట్ ఇన్చార్జి వై ఈశ్వరరావు వీఏఏ చిన్నతల్లి రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతూనే ఉన్నాయి. పేరాపురం లో దుర్గ భవాని పీఠం లో ఎనిమిది న్నర అడుగుల ఎత్తైన నిలువెత్తు అమ్మవారు విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలను మంగళవారం నిర్వహిం చారు. అన్నపూర్ణ దేవిగా దర్శనమివ్వ డంతో 18 రకాల కూరగాయలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, వివిధ రకాల పుష్పాలతో పాటు యజమాలతో అమ్మవారికి అలంకరించారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస రావు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మంత్రపుష్ప కార్యక్రమం తో పాటు దేవి ఖడ్గమాల, లలితా సహస్రనామాలతో కూడిన కుంకుమ పూజలతో నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించగా సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కుములు ద్వాదశ దేవాలయంలో ఉన్న కాళికాదేవి కూడా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక హోమాలను కూడా నిర్వహించగా ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొత్తమ్మ తల్లి సాక్షిగా దువ్వాడ వాణి అనుచరులు ఈవో పై ఆగ్రహం



**కోటబొమ్మాలి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలం లో జరుగుతున్న శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవంలో భాగంగా మొదటి రోజు టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి కి ప్రోటోకాల్ ఇవ్వలేదని ఆమె అనుచరులు ఆలయ ఈవో వాకచర్ల రాధాకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు, రామ్మోహన్ నాయుడు పూజలు చేస్తున్న సమయంలో ఆమె రావడంతో మొదట ప్రాముఖ్యత ఇచ్చారని, తమకు కనీసం కూడా ప్రాధాన్యత చూపించలేదని, ఆగ్రహంతో ఈవో పై దురుసుగా వ్యవహరించి ఆయనను బయటకు గెంటేశారు. కనీసం పూర్ణకుంభం కూడా ఆమెకు అందించకపోవడంతో దీంతో ఆమె చాలా సమయము ఆలయం బయటనే ఉండిపోయారు. దీంతో ఆలయ ధర్మకర్తల సభ్యులు కలగజేసుకొని ఆమెను సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించారు. రెండు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు వచ్చేటప్పుడు కనీసం రెండు పూర్ణకుంభలు పంచుకోవాల్సిన బాధ్యత ఈవో కి లేదా అంటూ పలువురు దియ్యబట్టారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ గారు



**బొబ్బిలి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో గొల్లపల్లి 11వ వార్డులో గత కొన్ని ఏళ్లుగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ ఛైర్మెన్ సావు వెంకట మురళీ కృష్ణ రావు పరిశీలించారు.అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని లేనిచో తగు చర్యలు తీసుకోవాలని అధికారు లును ఆదేశించారు. నిర్మాణం జరిగిన 10 దినముల వరకు వాటరింగ్ చేయలని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పెద్దపీట వేసిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్దే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పలు రోడ్లు నిర్మాణాలు జగుతున్నాయని ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## రామభద్రపురం మండల ప్రజాప్రతినిధులుకు వైసీపీ నాయకులసమావేశం



**రామభద్రపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** కేంద్రంలో గల వైసీపీ కార్యాలయం వద్ద నేడు అనగా బుధవారం ఉదయం10:00గంటలకు గౌరవ బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్ష తన రామభద్రపురం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిం చడం జరుగుతుంది. కావున మండలంలోని ఎంపిపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచు లు, ఎంపీటీసీలు, పిఏసీఎస్ అధ్యక్షులు, సచివాలయ కన్వీన ర్లు, గృహసరధులు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా మిత్రులు, పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయలనీ కోరారు.

## విద్యుత్ చార్జీల పెంపు కు నిరసన సదస్సును జయప్రదం చేయండి: సిపిఎం నాయకులు



**బొబ్బిలి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** విజయనగరం కెఎల్ పురం ప్రజా సంఘాల కార్యాలయంలో ఈనెల 19న జరగనున్న విద్యుత్ చార్జీలు పెంపుకు వ్యతిరేకంగా జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, మండల కార్యదర్శి ఎస్.గోపాలం కోరారు. రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను మంగళవారం సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ఆధానికు అప్పగించేందుకు విద్యుత్ సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. విద్యుత్ చార్జీలు పెరగడంతో సామాన్యులపై భారం పడుతుందన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, విద్యుత్ సంస్కరణలను ఆపాలని కోరుతూ విజయనగరంలో జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

## నాగదేవత అవతారంలో అమ్మవారు





**విశాఖపట్నం, అక్టోబర్ 17, మే** అమ్మవారు మంగళవారం నాగదేవత ఇచ్చారు. సీతమ్మధారలో గల శ్రీ మహాగణపతి ప్రసన్న వెంకటేశ్వర శ్రీ అయ్యప్ప, శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారు నాగదేవత అవతారంలోనూ, శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ వరాహ స్వామి అవతారంలోని భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం దుర్గా హెూమం, శ్రీ మహాలక్ష్మి దుర్గ అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం నారాయణ సేవలో భాగంగా సుమారు వెయ్యి మందికి అన్న ప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరువీధి ఉత్సవం నిర్వహించారు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆలయ అధికారులు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

# తుమ్మపాలలో బాబుతో నేను

**ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణి**
**- మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ**

అనకాపల్లి రూరల్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: దేశంలోనే పెద్ద ఆర్థిక నేరగాడు జగన్ మోహన్ రెడ్డి అని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో మంగళవారం టీడీపీ శ్రేణులు నిర్వహించిన బాబుతో నేను కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తండ్రి పదవిని అడ్డుపెట్టుకోని లక్ష కోట్లు ప్రజాధనాన్ని జగన్ రెడ్డి దోచుకున్నాడని ఆరోపించారు. చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులను ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికలు తరువాత అవినీతి వైకాపా మంత్రులూ, ఎమ్మెల్యేలు జైలుకి వెళ్ళడం ఖాయం అని అన్నారు. .అంతకుముందు గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ గంగాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు క్షేమంగా తిరిగి రావాలని అమ్మవారికి 108కొబ్బరి కాయలను టీడీపీ శ్రేణులు కొట్టారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను కరపత్రాలను పంపిణి చేశారు. ఒక్క కల్తీ మద్యంలోనే 40 వేల కోట్ల రూపాయలను దోచుకున్నారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డికి ఇంకో అవకాశం ఇస్తే పీల్చే గాలికి కూడా పన్ను వేస్తాడని అన్నారు. ఈ




కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ కొణతాల సావిత్రి, నడిపల్లి గణేష్, రాపేటి రామ్ కుమార్, నడిపల్లి బోసు బాబు, గోవింద రావు మాస్టారు, సత్య అప్పా రావు, బొడ్డపాటి గంగా శ్రీను, పల్లెల నాగేశ్వర రావు, కోట్ని ఈశ్వర రావు, సందిన చినబాబు, బత్తుల లక్ష్మీ, బత్తుల రమేష్, తులసీ, గొర్లి మొది నాయుడు, జనసేన నాయకులు పల్లెల గణేష్, ఆకుల శ్రీనివాసరావు, గొర్లి శ్రీనివాసరావు, జగ్గా రావు, బుజ్జి, కోడి అప్పారావు, అల్లం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జలుమూరు మండలంలో సాధారణ సర్వసభ్య సమావేశం



**జలుమూరు, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలంలో సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశం కి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ గారు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించి అధికారులు హాజరయ్యారు ఎంపీడీవో ఎల్ వి అప్పారావు ఆధ్వర్యంలో ఈ సర్వసభ్య సమావేశం జరిగింది ఆయా శాఖలకు సంబంధించి అధికారులు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యల గురించి సర్పంచులకు ఎంపీటీసీలకు అడిగి తెలుసుకున్నారు, సమస్య పరిష్కారం కానీ వాటిని మాజీ డిప్యూటీ సీఎం కృష్ణదాసు దృష్టికి తీసుకెళ్లారు, ప్రజలకు కావలసిన సమస్యలను తక్షణమే ఆయా అధికారూతో దృష్టి పెట్టి చేయాలి అని చెప్పారు వ్యవసాయ సంబంధించి ధ్యానం కొనుగోల వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేసినట్టు అధికారులు చెప్పారు, పశుశాఖ సంబంధించి పశువులకు ఉచితలు టీకాలు వేయిస్తూ, రైతు భరోసు దగ్గర పశువులకు, మందులు ఉన్నావని చెప్పారు విద్యుత్ శాఖ సంబంధించి మండలంలో అక్కడక్కడ విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఏఈ వెంకటరమణ చెప్పారు కొత్తగా ట్రాన్స్ఫారాలు, కండక్టర్లు, వేశారు అలాగే కొత్తగా వేసిన జగనన్న లేఔట్ లో 26 లేఔట్ లో కొత్త కలెక్షన్ పెట్టారు, సచివాలయం పరిధిలో ఉండే లైన్ మాన్ లు అందుబాటులో ఉండటం లేదని సర్పంచులు ఎంపీటీసీలు అధికారుల దృష్టి తీసుకెళ్లారు, అధికారులు దాన్ని పరిష్కరిస్తామన్నారు, జలుమూరులో ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య ఉన్నట్టు తెలియపరిచారు, నీటిపారుదల శాఖ సంబంధించి ఏ ఈ చైతన్ గారు మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ఇప్పటికే 26 గ్రామాలు పూర్తయినట్టు, ఇంకా 37 గ్రామాలు ప్రారంభించినట్టు చెప్పారు, ప్రజలకు ఎటువంటి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పారు ఉపాధి హామీ శాఖ సంబంధించి గ్రామ ప్రజల ఉపాధి పనిని రోజు కూలి 250 రూపాయలు ఇస్తున్నట్టు చెప్పారు ఆ డబ్బులకు పని కనిపించట్లేదని మాజీ డిప్యూటీ సీఎం కృష్ణ దాసు చెప్పారు వారిపై దృష్టి పెట్టి పని జరిగేటట్లు చూడమన్నారు. ఈ సందర్భంగా కృష్ణం దాసు గారు మాట్లాడుతూ ముందుగా ఇల్లు ఇచ్చిన ఎవరైతే ఉన్నారో ఇల్లు నిర్మించుకొని ఎడల వారి నిర్మిస్తే నిర్మించాలి లేని యెడల కొత్త వారికి మంజూరు చేయమన్నారు, పంచాయతీ పరిధిలోను లేదా మండల పరిధిలోను ఏదైనా కొత్త కార్యక్రమం మొదలుపెట్టేటప్పుడు సర్పంచులను ఎంపీటీసీలను కలుపుకుంటూ పనిని మొదలు పెట్టాలి ఆ పనిని వారందరు తెలిసేటట్టు చేయమన్నారు ముఖ్యంగా తిమడాం గ్రామంలో సొంత నిర్ణయలు తీసుకోవడం వల్ల అక్కడ సమస్య తలెత్తునట్లు మాజీ డిప్యూటీ సీఎం కృష్ణదాస్ దృష్టికి తీసుకెళ్లారు, స్కూల్లో జాయిన్ అయినా న్యూ వాచ్మెన్ సమస్యను తీసుకెళ్లారు, ఇలాంటి సమస్యలు ఎప్పుడూ ఉన్న అందరు కలిసి మాట్లాడుకొని నిర్ణయించుకోవాలి, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఎల్ వి అప్పారావు ఆధ్వర్యంలో కొనసాగినంది ఈ కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, డిటి పాల్గొన్నారు

## దుర్గా దేవికి శరన్నవరాత్రి మహోత్సవాలు..

### ఆళ్ల బుల్లి రాజు సూర్య కుమారి దంపతులచే భారీ అన్నదాన కార్యక్రమం



**సబ్బవరం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ 88 వ వార్డు గవర జగ్గయ్యపాలెం లో కొలువై ఉన్న శ్రీ దుర్గామాంబ అమ్మవారి ఏకాదశ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారు మంగళవారం భక్తులకు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. వివిధ రకాల కాయగూరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ భక్తులు విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ స్థల నిర్మాణ మరియు ఆలయ ధర్మకర్త కాండ్రేగుల జగ్గారావు సత్యవతి దంపతులచే నిర్మించబడిన అమ్మవారి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది .ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, పుష్పార్చన అమ్మవారికి ప్రత్యేక అలంకరణగా నిలిచాయి. స్థానిక శ్రీ దుర్గా కాలనీ భజన బృందం కోలాట బృంద మహిళలు అమ్మవారి భక్తి గీతాలు తో ప్రజలలో భక్తి భావం పెంపొందించారు. కాగా స్థానిక శ్రీయ కన్స్ట్రక్షన్ అధినేత గౌరీ సేవ సంఘం నేత ఆళ్ల బూలి రాజు సూర్య కుమారి దంపతులచే సుమారు రెండువేల మంది భవానీలకు భక్తులకు అన్న సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూలి రాజు మాట్లాడుతూ, అమ్మవారి అత్యంత శక్తివంతమైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచేవారికి కొంగు బంగారం అని తెలిపారు. కాగా అమ్మవారి ని మంగళవారం వివిధ రాజకీయ పార్టీ నాయకులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పోలమరశెట్టి బుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న దువ్వాడ వాణి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర ప్రారంభించిన టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, వైసీపీ బృందం మంగళవారం కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి జాతరను ప్రారంభించారు. ప్రజలు సుఖ సంతోషం తో ఉండాలని, అమ్మ ఆసిస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ తల్లికి పూజలు నిర్వహించారు. ప్రజలందరూ, ప్రస్తుత ప్రభుత్వ ఆశయాలు ఆదర్శలాకు కట్టుబడి జగనన్నకు అమ్మ ఆశీస్సులు ఉండేలా పూజలు చేసి మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావాలనే కోరికతో తల్లి కి పూజలు చేసి జగనన్న రాజ్యం వస్తే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ, కృషికి దశ దిశ నిర్దేశం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి లో పయనింప జేస్తారని అన్నారు విరితో కోటబొమ్మాళి ఎంపీపీ ఉమామల్లేశ్వరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరమణ, సత్యరాజు జీరు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న బాబాయి, అబ్బాయి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 17 మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చం నాయుడు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు రామ్మోహననాయుడు కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి అమ్మవారిని మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భక్త జనాలకి ప్రజలకు ఈ ఏడు తల్లి, ఆశీర్వదం మెండుగా ఉండాలని, తద్వారా సుఖ సంతోషాలు, ప్రసాదించాలని కోరారు. ఈ మేరకు కొత్తమ్మ తల్లి దేవస్థానం ఈవో వాకచర్ల రాధాకృష్ణ ఆయనను సాంప్రదాయపధ్వంగా ఆహ్వానించి, అమ్మవారిని, పూర్ణ కుంభంతో పూజలు నిర్వహించారు. రాబోయే జాతరలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కన్నుల పండుగలుగా జరుపుకుందామని, ప్రజలకు జాతర ఏర్పాట్లు సంతృప్తి నివ్వడం లేదని భక్తుల నోట, వినిపిస్తుందని అన్నారు. ఈయనతో పాటు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వరప్రసాద్, టీడీపి అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ త రామకృష్ణ, బగాది శేషు, జీరు భీమరావు, కర్రి విష్ణు తదితరులు పాల్గొనగా, దేవాలయ ఆవరణలో కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.

## కాళికామాత ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేకం..



**సబ్బవరం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** దేవిపురంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కాళీమాత ఉత్సవ విగ్రహానికి కన్నుల వైభవంగా క్షీరాభిషేకం, నూతన వస్త్రాలంకరణ నూతన ఆభరణాల ంకరణ వైభవంగా నిర్వహించారు. చండీ పారాయణం, సహస్రనామాలు పారాయణం, కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశాఖ కంచరపా లెం, గాజువాక, నరవ, తదితర ప్రాంతాల నుండి వచ్చిన శ్రీ లక్ష్మీనరసింహ కోలాటం సభ్యులు హరి లక్ష్మి ఆధ్వర్యంలో చక్కనైన ప్రదర్శన శ్రీ యంత్ర మహా వద్ద ప్రదర్శించారు గురుమాత అన్నపూర్ణమ్మ దివ్య ఆశీస్సులు భక్తుల అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు కందర్భా ప్రభాకర్ రమా తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్లను పరిశీలించిన టెక్కలి సబ్ కలెక్టర్

### - నూరుల్ కమర్



**మెలియాపుట్టి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని మెలియాపుట్టి, పెద్ద పద్మాపురం, వసుంధర, గొప్పిలి, జెర్రీ భద్ర, గ్రామాలలో ని లేఅవుట్లను మంగళవారం టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ సందర్శించారు. వాటికి సంబంధించి భూ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.సరోజినీ, ఆర్.ఐ వైకుంఠ రావు, సర్వేయర్ చలపతిరావు, వీఆర్వోలు అన్నాజీ రావు, వెంకటరమణ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు

### - ఎంపిపి గొర్లి సూరిబాబు

**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలంలో గల సత్యనారాయణ పురం సచివాలయం 2 మూలపేట గ్రామంలోని రామాలయం దగ్గర జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు రిబ్బన్ కట్ చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకి ఆరోగ్యపరంగా ఉన్న సేవలు అన్నింటికీ స్పెషలిస్ట్ వైద్య బృందం అంతా గ్రామంలో ఒక దగ్గరే ఉండి ప్రతి ఒక్కరి ఆరోగ్యం స్థితిగతులు తెలుసుకొని పరీక్షలు చేసి ఇటువంటి ఇబ్బందులు ఉన్న బయట ఆసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి వైద్యం అందించే చర్యలు చేపట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ ప్రాంత ప్రజల తరఫున తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఆరోగ్యం సర్వే ఆ యొక్క డేటా అంతా సేకరించి భవిష్యత్తులో వాళ్ళకి ఏ రకంగా అనారోగ్య సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రతి పేదవానికి కూడా మెరుగైన వైద్యం సహాయం అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడి టీచర్స్ పెట్టిన స్టాల్స్ ను సందర్శించారు. వారు చేసిన మిల్లెట్స్ వంటకాలను రుచి చూశారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీపీ చేతుల మీదుగా డాక్టర్స్ అందరికీ



దుస్సాలువాలతో సన్మానం చేసి అభినందించారు. అలాగే అంగన్వాడి సిబ్బంది ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఈఓపిఆర్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, గ్రామ సర్పంచ్ పలక భాగ్యలక్ష్మి సత్తిబాబు, ఎంపీటీసీ కర్రిమజ్జి అలివేణి మల్లేశ్వరరావు, వైస్ సర్పంచ్ పొట్టుకురి అప్పలరాజు, సచివాలయ కన్వీనర్స్ పి ముత్యాలరావు, కర్రీమజ్జి మహాలక్ష్మి నాయుడు, వైయస్సార్సీపి గ్రామ పార్టీ అధ్యక్షులు చవ్వాకుల ఈశ్వరరావు, గ్రామ కార్యదర్శి, వార్డు మెంబర్లు, సంబంధిత అధికారులు, వాలంటీర్స్, హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీలాంటి సీఎం మాకు ఉంటే ఎంత బాగున్ను అని దేశం యావత్తు ఎదురు చూస్తుంది

**మునగపాక, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి విని మిగతా రాష్ట్రాలు ఎంపీలు ఇలాంటి ముఖ్యమంత్రి మాకు ఉంటే ఎంత బాగున్ను అని పార్లమెంట్లో ఇతర రాష్ట్రాల ఎంపీలు మన సీఎం జగన్ గురించి అనుకుంటున్నారని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి అన్నారు అరబుపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ ఇస్తేరురాణి విమల కుమారి తో పాటు ప్రముఖ ప్రత్యేక వైద్యులు ఇస్తేరు సుంకర డాక్టర్ సౌరవ్ వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు తో పాటు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ గతంలో ఎన్నడు కానీ విని ఎరుగని అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసి చూపిస్తున్నారు అన్నారు ప్రభుత్వ బడులన్న ప్రభుత్వ వైద్యం అన్న గతంలో చిన్న చూపు ఉండేదని ఇప్పుడు ప్రభుత్వ బడులకు ప్రభుత్వ వైద్యశాలలకు ఎంతో ఆదరణ పెరిగింది అన్నారు విద్య వైద్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి పథకాలు అమలు చేస్తున్నారన్నారు గతంలో రెండు తెలుగు ఒకే రాష్ట్రాల్లో కలిపి 11 మెడికల్ కాలేజీలు ఉండేవని ఇప్పుడు ఒక ఆంధ్రప్రదేశ్ లోనే కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు మన జిల్లాలో మాకవరపాలెం లో కొత్త మెడికల్ కాలేజీ త్వరలోనే ప్రారంభం కానుంది అన్నారు ఒక్కొక్క మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 550 కోట్లతో నిధులు వెచ్చించి పనులు జరుగుతున్నాయి అన్నారు రాష్ట్రంలో అధునాతన వైద్యం ప్రజలకు చేరువ చేసేందుకు వీలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆదర్శవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ నియోజకవర్గం లో 48 సచివాలయంలో తీరుగానని ప్రతి సచివాలయంలో ఈ శిబిరాల ద్వారా వృద్ధుల అవ్వ తాతల కళ్ళల్లో ఆనందాన్ని ప్రత్యక్షంగా చూశాను అన్నారు వయసు పెరిగిన తర్వాత కుటుంబ సభ్యుల పట్టించుకోలేని ఈ రోజుల్లో అవ్వ తాతల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు రాష్ట్ర గవర కార్పొరేషన్



చైర్మన్ బొడ్డేడు ప్రసాద్ మాట్లాడుతూ దమ్మున్న ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు గతంలో ఎన్నికలు వచ్చాయంటే ప్రజల దగ్గరకు వెళ్లడానికి భయపడే ప్రజాప్రతితులు ఉండేవారని ఇప్పుడు మేము చేసిన పనిని చూసి మాకు ఓటేయండి గొప్పగా చెప్పుకునే ముఖ్యమంత్రి మనకు దొరకడం అదృష్టం అన్నారు ఇటువంటి ముఖ్యమంత్రిని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు మనకోసం మన అభివృద్ధి కోసం తప్పనిసరిగా మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనదేనని ఆయన అన్నారు అనంతరం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం సచివాలయ భవనం పంచాయతీ భవనం సిసి రోడ్లను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమార వర్మ డాక్టర్ కాంద్రేగుల విష్ణుమూర్తి ఎంపీపీ మళ్ల జయలక్ష్మి జెడ్పిటిసి పెంటకోట సోంబాబు ఎంపిటీసీ బొడ్డేడ బుజ్జి తుట్ట వెంకట అప్పారావు కోయిలాడ పాలునాయుడు లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ వస్తున్న నెల్లిమర్ల నియోజకవర్గాం



**పూసపాటిరేగ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ వస్తున్న నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన తెదేపా నేతలు కర్రోతు బంగారు రాజు, మాజీమంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు రాజమండ్రిలో ఉన్న చంద్ర బాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ నియోజకవర్గంలో చేప డుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా భువనేశ్వరికి వివరించారు. కక్ష సాధింపే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు కారణమని, నిర్దోషిగా చంద్రబాబు నాయుడు బయటకు వస్తారన్న ఆశా భావాన్ని భువనేశ్వర్ వద్ద నాయకులు వ్యక్తం చేశారు. భువనేశ్వర్ ని కలిసిన వారిలో తెదేపా ఇన్చార్జ్ ఒకరోత బంగారు రాజుతో పాటు మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్న నాయుడు, తెదేపా పూసపాటిరేగ మండల అధ్యక్షులు మహంతి శంకరరావు, సుందర్ పాఠశాల అధ్యక్షులు తమ్మి నాయుడు బీసీ సెల్ కార్యదర్శి దంగా భూలోక, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

### 500 మందికి వైద్య పరీక్షలు



**తెర్లాం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నందిగాం గ్రామ సచివాలయ పరిధిలోగల గ్రామాల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు మంగళవారం జరిగింది .ఈ సందర్భంగా సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య కిట్లను రోగులకు అందించారు. మండల అభివృద్ధి అధికారి. ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు విజయవంతం చేసేందుకు సర్పంచ్ ఆరినేపల్లి గంగ అధ్యక్షత వహించి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం విశేషంమిమ్ మిమ్స్ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక సౌజన్య వారితో పటు స్థానిక వైద్యాధికారులు డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు డాక్టర్ కే మాధవి డాక్టర్ దివ్యభారతి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి తనిఖీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికి కళ్ళ తనిఖీలు నిర్వహించగా 27 మందికి కంటి ఆపరేషన్ లకు పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే దీర్ఘకాలిక రోగులకు వ్యాధుల నివారణకు ఉచిత మందులు తోపాటు మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు . నందిగాం గ్రామ సచివాలయ పరిధిలోగల గ్రామాల నుంచి ఆటోల ద్వారా ద్విచక్ర వాహనాల ద్వారా తరలిరావడం మరో విశేషం .అదేవిధంగా బాడంగి ఐసిడిఎస్ సిడిపిఓ రాజ్యలక్ష్మి ఆదేశానుసారం సూపర్వైజర్ ఉషారాణి అంగన్వాడి స్టాల్ ఏర్పాటు చేసి రోగులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన పదార్థాలను పోషక విలువలు కలిగిన పదార్థాలను ఏర్పాటు చేసి వాటిని వినియోగించడంపైన కార్యకర్తలు సూచించారు. కార్యక్రమానికి వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు ఎంపీటీసీ గౌరీ శంకర్ పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ప్రైవేటు అధికార అధికారులు తెర్లం పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిహెచ్ ఓ పుష్ప హెచ్. వి రాగమణి వైద్య సిబ్బంది ఫార్మసిస్ట్ నర్సిపల్లి నాగేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్ గంగు నాయుడు సచివాలయం ఉద్యోగులు ప్రజాప్రతినిధులు అంగన్వాడీలు వాలంటీర్లు ఆశా వర్కర్లు హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలుపుకు సైనికుల్లా పని చేయాలి: ఎమ్మెల్యే శంబంగి

**బాడంగి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీని గెలిపించి మరల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయడానికి వైకాపా పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ వాలంటీర్లు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు అంతా సైనికులు లా పనిచేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు అన్నారు మంగళవారం వైసిపి మండల అధ్యక్షులు భొమ్మి నాయిని వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో బాడంగి స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాష్ట్రం అభివృద్ధి కోసం 99% హామీలను అమలు చేశారని ఆయనతో ఎవరినీ పోల్చడానికి లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు వ్యత్యాసం నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు నేటి ప్రభుత్వానికి సంక్షేమము అభివృద్ధి రెండు కళ్ళు వంటివనివాటిని రెండు సమపాలల్లో అమలు అభివృద్ధిచేయడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వైకాపా ప్రభుత్వం పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని ఆయన అన్నారు మరలా ఆంధ్రప్రదేశ్ కి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా అందుకే కోరుతున్నారని ఆయన అన్నారు మండలంలో గల 18 సచివాలయాల్లోనా నవంబరు 1వ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకూ ప్రభుత్వ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి సచివాలయంలోన నిర్ణయించిన తేదీలో మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు గ్రామములో జరిగిన అభివృద్ధి కి సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు జెండా ఆవిష్కరణ ఏడు నుండి రాత్రి 8 గంటల వరకు ఆ సచివాలయ పరిధిలో గల 15 మంది విద్యావంతులు మేధావులు పెద్ద వయసుగల వారి తో ప్రభుత్వ అధికారులు ఆ గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ వాలంటీర్లు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు సమావేశమయ్యి ఆ గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి అక్కడి రాత్రి భోజనాలు చేసి నిద్రపోవాలని మురుచుట రోజు ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో అందరూ పాల్గొంటారని ఎమ్మెల్యే అన్నారు ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి సంబంధించిన పది ప్రశ్నలను ఇంటి యజమానిని అడిగి పుస్తకములు ఆ వివరాలను పొందుపరచాలని ఆయన సూచించారు వైకాపా ప్రభుత్వం విద్యార్థులకు అమ్మ ఒడి ఫీజు రీయింబర్స్మెంట్ ఉచితంగా పుస్తకాల పంపిణీ రైతులకు రైతు భరోసా ఆర్ బి




కే ల ద్వారా నేరుగా రైతులకే సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందించడం ఉచిత పంట బీమా అమలు చేసిందని వృద్ధులకు పింఛన్లు పారిశ్రామిక రంగంలో గతంలో కంటే వైకాపా ప్రభుత్వం వచ్చాక ఎంతో అభివృద్ధి చెంది కోటి మంది కి పైగా ఉద్యోగాలు కల్పించిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి మించిన తనయుడు లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి చూపించాడని ఆయన అన్నారు ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి సచివాలయ పరిధిలో గల ప్రజలందరికీ తెలియపరచి అందుకే ఆంధ్రప్రదేశ్ కి మరల జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తెలియపరిచి ప్రతి ఒక్కరిని వైకాపా పార్టీకి ఓటు వేయమని అడగాలని ఈ సమీక్ష సమావేశంలో వారందరికీ తెలియపరిచారు పూడి వలస గ్రామంలో విద్యుత్తు షాక్ తో మరణించిన ఇద్దరు వ్యక్తులకు చెరో 50 వేల రూపాయలు ప్రొసీడింగ్ కాపీలను వారి కుటుంబ సభ్యులకుఅందజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల వైకాపా అధ్యక్షులు బి వెంకట నాయుడు ఎంపీపీ భోగి గౌరీ జడ్పిటిసి పి రామారావు ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదన రావు జె సి ఎస్ మండల కన్వీనర్ మరిపి శంకరా రావు గుణుపూరు లక్ష్మీంనాయుడు నాగభూషణరావు టి సత్యం మండలంలో గల వాలంటీర్లు గృహసారథులు సచివాలయ కన్వీనర్లు వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పక్కా ప్రణాళిక తో ధాన్యం కొనుగోలు

**పార్వతీపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతు పండించిన వరి పంట ప్రతీ గింజా పక్కా ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘ సభ్యులతో 2023-24 సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానంపై సమీక్షా సమావేశాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రతీ గింజా కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో 83 కొనుగోలు కేంద్రాలకు సుమారు 80లక్షల మేరకు గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతానికి మొదటి దశ లో 20 లక్షల గోనె సంచులను రైతుల నుండి ధాన్యం కొనుగోలు కు రైసు మిల్లర్లు అందివ్వాలని చెప్పారు. గోనె సంచులను వారం రోజుల్లోగా ఆయా రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేసి నిల్వ ఉంచాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారీ వ్యవస్థ, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నేరుగా పారదర్శకంగా రైతులు నష్టపోకుండా కొనుగోలు చేస్తుందన్నారు. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం తరలించేందుకు రైతులు సొంత లేదా వేరే రవాణా వాహనాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే జి పీస్ పరికరాన్ని తప్పకుండా అమర్చుకోవాలని సూచించారు. లేని పక్షంలో రవాణా చార్జీలు ప్రభుత్వం చెల్లించదని వివరించారు. ఆర్డీవో, ఉప రవాణా కమిషనర్ ధాన్యం రవాణా సక్రమంగా జరిగే విధంగా పర్యవేక్షించునున్నట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రం వద్ద నిర్ధారించిన ధాన్యం లోని తేమ సామర్థ్యం, మిల్లర్లు తనిఖీ చేసిన ధాన్యం తేమ సాంద్రత శాతం రైతులకు ఇబ్బంది లేకుండా ఒకే విధంగా నమోదు చేయాలన్నారు. మిల్లింగ్ సామర్థ్యం, గోనె సంచులు నిల్వ , బ్యాంక్ గ్యారంటీ లు రైస్ మిల్లర్లు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రైతులు గోనే సంచులు ఏర్పాటు చేసుకున్నట్లయితే వాటి చార్జీలను చెల్లించడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం కొనుగోలు జరగకుండా అడ్డుకట్ట వేయడానికి ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడిం చారు. రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు లో రైతుల బ యో మెట్రిక్ నమోదు తప్పనిసరిగా చేయాలన్నారు. ఎక్క డ ఇతర ప్రమే యం లేకుండా పం డించిన రైతుల కు గోనే సంచులు



సరఫరా అయ్యే విధంగా ఆన్లైన్ నమోదు ప్రక్రియ చేపట్టాల న్నారు. సరఫరా చేసిన ప్రతి గోనె సంచి మరలా తిరిగి చేరాలని, ఎక్కడా దుర్వినియోగానికి తావివ్వ రాదని చెప్పారు. రైతు భరోసా కేంద్రంలో ధాన్యం ఉత్పత్తి, ధాన్యం రవాణా, రవాణా చార్జీలు చెల్లింపు , వివరాలను ఖచ్చితంగా, పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లర్లకు ఉన్న సమస్యల పరిష్కారం కొరకు ఇప్ప టికే ప్రభుత్వ దృష్టికి జిల్లా కలెక్టర్ తీసుకువెళ్లినట్లు తెలిపారు. రైతులకు ధా న్యం కొనుగోలు లో ఇటువంటి సందేహాలు, ఇబ్బందులు ఉన్నా పరిష్కరించేం దుకు జిల్లా కేంద్రంలో గం.24 లు రెవెన్యూ, రవాణా శాఖ, సహకార, వ్యవసాయ శాఖ, జిల్లా పౌర సరఫరాల అధికారులు అందుబా టులో ఉండి పనిచేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయను న్నట్లు తెలి పారు. 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమ లత, జిల్లా పౌర సరఫరాల అధికారి అర్.శివ ప్రసాద్ రావు, జిల్లా జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎమ్.దేవుళ్ల నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచా లకులు వై.సత్యం నాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి సి.మల్లి ఖార్జున రెడ్డి, జిల్లా సహకార అధికారి బి.సన్యాసి నాయుడు, జిల్లా మార్కెటిం గ్ సహా య సంచాలకులు వై.సుదీర్, జిల్లా గిరిజన సహకార సంస్థ డివిజన ల్ మేనేజ ర్ వి.మహేంద్ర కుమార్, సీతం పేట జి సి సి కృష్ణ, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు,

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ



కొమరాడ/సీతానగరం, **అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** కొమరాడ మండ లం గుననాపురం, సీతానగరం మండలం దయానిధిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష ( జెఏఎస్) కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు మంగళవారం తనిఖీ చేశారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను సందర్శించారు. శిబిరానికి విచ్చేసిన వైద్య నిపుణులు, ప్రజలతో మాట్లాడారు. గ్రామాలు, వార్డుల్లో ఆరో గ్య సమస్యలతో బాధపడుతున్నవారికి గ్రామాల్లోనే స్పెషలిస్టు వైద్యులతో సత్వర వైద్యం అందుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో ఔషధాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. అవసరం మేరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. నేత్ర వైద్య పరీక్షలు సైతం చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. జెఎఎస్ మంచి కార్యక్రమమని, ప్రజల వద్దకే వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం సంకల్పించడం గొప్ప విషయమని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 70 వేల మంది ప్రజలు శిబిరాల్లో వైద్య సేవలు పొందారని ఆయన చెప్పారు. 7628 మందికి మధుమేహం ఉన్నట్లు, 12152 మందికి బిపి ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు. జీవన శైలిలో మార్పులు కారణంగా ఇటువంటి అసంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని వాటి పట్ల అవగాహన కల్పించడం జరుగుతోందని ఆయన వివరించారు. 34490 లాబ్ టెస్టులు చేశామని ఆయన వెల్లడించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార శాలను తనిఖీ చేసి శిబిరానికి వచ్చే అందరికీ ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, రక్త హీనతతో బాధపడుతున్న వారికి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. మునగాకు, తోటకూర, పాలకూర, గోంగూర వంటి ఆకు కూరలు పౌష్టిక ఆహారానికి మంచివని వాటిలో పోషక విలువలు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను లబ్దిదారులకు అందజేసారు ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 19వ తేదిన జగనన్న తోడు
## 4వ విడత నిధులు విడుదల

**పార్వతీపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జగనన్నతోడు నాలుగవ విడత నిధులు ఈ నెల 19వ తేది గురువారం ముఖ్యమంత్రి విడుదల చేయనున్నట్లు బి.సి. కార్పొరేషను కార్యనిర్వాహక సంచాలకులు ఆర్. గెడ్డమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జరిగే జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లానిధులు విడుదల చేస్తారని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి, షాపులున్న రజకులు, షాపులున్న నాయీబ్రాహ్మణులు మరియు టైలరింగ్ వృత్తి చేయు షాపులున్న అన్ని కులముల వారికి సంవత్సరానికి పదివేలరూపాయలు చొప్పున, ఐదు సంవత్సర ములకు యాబది వేలరూపాయలు అందిస్తున్న పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగవ విడతలో జిల్లాలో 2969 రజకులకు 2.969 కోట్లరూపాయలు, 1090 నాయీ బ్రాహ్మణులకు 1.090 కోట్ల రూపాయలు, 5463 టైలరింగు వృత్తి లబ్ధిదారులకు 5.463 కోట్లరూపాయల చొప్పున మొత్తం 9522 మంది లబ్ధిదారులకు 9.52 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## 20 నుండి రాగులు కొనుగోలు కేంద్రాలు
### రాగులు క్వింటాలుకు మద్దతు ధర రూ.3846




**పార్వతీపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** రాగులు కొనుగోలు కేంద్రాలను జిల్లా యంత్రాంగం సిద్ధం చేసింది. ఈ నెల 20వ తేది నుండి రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన రాగుల కొనుగోలు కేంద్రాలు పని చేయడం ప్రారంభించనున్నాయి. ఈ మేరకు మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్ తెలిపారు. ఖరీఫ్ 2023 - 24 సీజనుకు సంబంధించి పార్వతీపురం మన్యం జిల్లాలో ధాన్యము కొనుగోలు ప్రక్రియ మదిరిగా రైతులు పండించిన రాగుల పంట కూడా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రాగులు కొనుగోలు విషయములో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రాగులకు ప్రభుత్వం క్వింటాలుకు 3846 రూపాయలను మద్దతు ధరగా ప్రకటించిందని చెప్పారు. వ్యవసాయ శాఖ అంచనాలక మేరకు జిల్లాలో 936 మెట్రిక్ టన్నుల దిగుమతి వస్తుందని అందులో స్థానిక వినియోగం మినహా 468 మెట్రిక్ టన్నులు కొనుగోలుకు వస్తాయని అంచనా వేస్తున్నామని అన్నారు. వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగా రైతుల సౌకర్యార్ధం జిల్లాలో గల 7 మండలాలు - సీతంపేట, సాలూరు, పాచిపెం ట, పార్వతీపురం, కొమరాడ, కురుపాం, గుమ్మలక్ష్మీపురంలలో ఉన్న 49 రైతు భరోసా కేంద్రాలను 11 రాగుల కొనుగోలు క్లస్టర్లుగా గుర్తించడం జరిగిందని అన్నారు. రాగుల కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిం దని ఆయన పేర్కొన్నారు. సమస్యలు, సమాచారానికి కంట్రోల్ రూమ్ ను (ఫోన్ నంబరు 08963221003) ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. రాగుల కొనుగోలుకు సంబంధించి రైతుల సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఉదయం 6.00 గంల నుండి రాత్రి 8.00 గంల వరకు నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చని చెప్పారు.

## జగనన్న కు చెప్పినా పరిష్కారం కానీ సమస్య

### - మూసిన కల్వర్ట్ తెరవాలని మళ్ళీ ఆందోళన
### - అధికారులకు పట్టని జగనన్న చెబుదాం కార్యక్రమం

**కొత్తూరు, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకం గా జగనన్న కు చెబుదాం అన్న కార్యక్రమం ప్రాంభించారు. ప్రతీ బుధవారం ఒక మండలం లో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో జగనన్న కు చెబుదాం అనే కార్యక్రమం చేపట్టారు.కొత్తూరు లో అట్టహాసం గా ప్రారంభమైన ఈ కార్యక్రమం లో సమస్యల పై వచ్చిన పిర్యాదులను పట్టించు కొనే వారు కరువయ్యారు. కొత్తూరు కార్యక్రమానికి వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్, టెక్కలి సబ్ కలెక్టర్ కు మురుగు నీరు సమస్య పరిష్కరించాలని శ్రీకాకుళం రోడ్డు లో కొంత మంది పిర్యాదు చేశారు. ఈ రోడ్డు లో గల పెట్రోల్ బంక్ దగ్గర లో ఆర్ అండ్ బి కల్వర్ట్ ను కొంత మంది మూసివేయడం మురుగు నీరు తో సహా వర్షం నీరు కూడా వెళ్ళే మార్గం లేక నిలిచి పోవడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని జగనన్నకు చెబుదాంలో పిర్యాదు చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులని ఆదేశించి పదమూడు రోజులు గడుస్తున్న పట్టించుకొనేవారు కరువయ్యారు సమస్య పరిష్కారం కాక పోవడం తో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో బాధితులు మళ్ళీ ఆందోళన బాట పట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రచారానికే జగనన్న కు చెబుదాం తప్ప సమస్యలు పరిష్కారం కోసం కాదని సిర్ల వ్యంగ్యం గా అన్నారు. సమస్య పరిష్కారం కాకపోవడం తో మూసిన కల్వర్ట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించినట్లు సిర్ల వెల్లడించారు. బాధితులు కూడా దీక్షలలో పాల్గొంటున్నారని సిర్ల తెలిపారు. సమస్యలు పరిష్కారం కానీ జగనన్న కు చెప్పిన , చెప్పకపోయినా ఒక్కటేనని సిర్ల ఏద్దేవా చేశారు. కార్యక్రమంలో వైశ్యరాజు పైడి రాజు, బిళ్ళసొంటి మహేష్ , సీతంనాయుడు , ఇప్పి సత్య న్నారాయణ , వాసు, బోగి సాయి , బోగి రమేష్, వైశ్యరాజు ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## 14 మద్యం సీసాలతో ఇద్దరుపై
## కేసు నమోదు ఎస్ఇబి సిఐ జైభీమ్




**బొబ్బిలి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్**: బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో మంగళవారం బొబ్బిలి మండలం పరిధి లో గల పెంట గ్రామానికి కి చెందిన బేతనాపల్లి శ్రీనివాసరావు మరియు అప్పయ్య పేట గ్రామానికి చెందిన బెల్లాన రామక్రిష్ణ అను ఇద్దరు వ్యక్తుల ను మద్యం సీసాలు అమ్ముతుండగా పట్టుకుని వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం సీసాలు మరియు నాటుసారా లు విక్రయిస్తే 9440902372 కు సమాచారం ఇవ్వవలసినది గా కోరారు.ఈ దాడుల్లో సెబ్, ఎస్. ఐ. చిన్నం నాయుడు సిబ్బంది చంద్ర ప్రసాద్, ఆదినారాయణ లు పాల్గొన్నారు.

## తెలంగాణ తరహా ఏపీలోనూ సంక్షేమ పథకాలు

### బీఆర్ఎస్ నేతల ప్రకటన



**విశాఖపట్నం,అక్టోబర్,17,మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్‌కు అధికారమిస్తే ఏపీలోనూ తెలంగాణా తరహా సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూస్తామంటూ భారత్ రాష్ట్రీయ సమితి స్థానిక నేతలు జేటీ రామారావు, తలారి సురేష్, మద్దిం శెట్టి సురేష్, కరణం రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. అనంతరం తెలంగాణా బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ఇక్కడ కూడా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుబంధు, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, సౌభాగ్య లక్ష్మి, కేసీఆర్ బీమా, వంట గ్యాస్ సబ్సిడీ, అన్నపూర్ణ పథకం, అసైన్డ్ భూములపై హక్కు తదితర పథకాలాన్ని అమలు చేయిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో కూడా బీఆర్ఎస్ పోటీ చేస్తుందన్నారు. ఏపీ పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. నిరుద్యోగ సమస్య, పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా, రైల్వే జోన్, విభజన బిల్లులోని మిగిలిన హామీలన్నింటినీ అమలు చేయించేది కేవలం తమ పార్టీ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో గుల్లపల్లి తిరుపతి నాయుడు, గురువు నారాయణరావు, వేమిరెడ్డి గణపతి రావు, కేవీ రమణమూర్తి, భక్తుల నీలకంఠం, ఆర్.తాతారావు తదితరులు పాల్గొన్నారు

## సెయిల్‌తో సమానంగా విశాఖ ఉక్కులో బోనస్ ఇవ్వాలి




**విశాఖపట్నం,అక్టోబర్,17,మేజర్‌న్యూస్:**సెయిల్‌తో సమానంగా విశాఖ ఉక్కు కార్మికులకు బోనస్ చెల్లించాలని వైఎస్సార్‌టీయూసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప ఆధ్వర్యంలో ఉక్కు అడ్మిన్ భవనం వద్ద మంగళవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం మస్తానప్ప మాట్లాడుతూ గత బకాయిలతో కలిపి సెయిల్‌తో సమానంగా విశాఖ ఉక్కు కార్మికులకు బోనస్ చెల్లించాలని, ఆర్ఐఎన్ఎల్, సెయిల్, ఎన్ఎండీసీలను కలిపి మెగా మెర్జర్ చేయాలని, విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలంటూ డిమాండ్ చేశారు. సొంత గనులు కేటాయిస్తూ, ఎన్‌జేసీఎస్ ఒప్పందం ప్రకారం 2017నుంచి కొత్త వేతనాలు కల్పించాలని, మ్యాన్‌పవర్ పెంచాలని, ఆర్.కార్డుదారులకు ఉపాధి కల్పించాలని, 7.3టన్నులకు ఉత్పత్తిని పెంచాలన్నారు. కార్యక్రమంలో కర్రి దాలినాయుడు, ఎర్నేటి రమణ, నల్లిమిల్లి శ్రీనివాసరెడ్డి, మార్టుపూడి పరదేశి, దిరిగి రవి, బోర శశిభూషణరావు, దాసరి పుల్లారావు, బరసింగి రామకృష్ణ, కొత్తపల్లి సుబ్బారావు, పాల్తేటి పెంటారావు, జొన్నకూటి విజయ్‌కుమార్, కూటికుప్పల జనార్దన్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## పాలేపు రామ్మోహన్‌కు డాక్టరేట్

### పట్టా అందజేసిన ఏయూ వీసీ



**విశాఖపట్నం,అక్టోబర్,17,మేజర్‌న్యూస్:** ఏపీలోని సహకార రంగంలో పని చేస్తున్న వివిధ బ్యాంకుల పనితీరు మూల్యాంకణంపై పరిశోధన చేసిన ఏయూ నుంచి పాలెపు రామ మోహనరావుకు డాక్టరేట్ లభించింది. ప్రత్యేకించి విశాఖ కో%--%ఆపరేటివ్ బ్యాంకు ఆర్థిక పనితీరుపై 'పెర్‌ఫార్మెన్స్ ఇవాల్యుయేషన్ ఆఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్సు ఏ కేస్ స్టడీ ఆఫ్ ది విశాఖ కో%--%ఆపరేటివ్' అంశంపై ఆయన పరిశోధనలు కొనసాగించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య కుదుముల వెంకట రమణమూర్తి పర్యవేక్షణలో అధ్యయనం చేసిన గ్రంథానికి డాక్టరేట్ లభించిందని ఏయూ వర్గాలు తెలిపాయి. రామ్మోహన్‌కు విశాఖ కో%--%ఆపరేటివ్ బ్యాంకులో 23ఏళ్ల పాటు పని చేసిన అనుభవం ఉంది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రామ్మోహన్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, ఆచార్యులు, రామ్మోహన్ కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన్ను అభినందించారు.

## 10వ వార్డులో టీడీపీ కరపత్రాల పంపిణీ



ఆరిలోవ, అక్టోబర్17, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 10వ వార్డు సుందర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు బాబుతో మేము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 10వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు,క్లస్టర్ ఇంచార్జి, మద్దిల రాజేష్, కర్రీ మాస్కరరావు, కర్రీ వెంకటరామారావు, బుగత తాత రావు, గణపతి రమణ,వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బాబు కోసం 62 దేశాల నుంచి

## 36 లక్షల సంతకాల సేకరణ భేష్



విశాఖ పట్నం,అక్టోబర్,17,మేజర్‌న్యూస్: గత 37 రోజులుగా అక్రమం గా జైల్లో ఉంచబడిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కు మద్దతు గా 62 దేశాల నుంచి 36 లక్షల మంది సంతకాలు సేకరించిన ఏపీ టుమారో మహిళా ప్రతినిధులకు తెలుగుదేశం నాయకులూ ఆడారి కిషోర్ కుమార్ అభినందనలు తెలిపారు.అధికార పార్టీ కక్ష పూరితంగా ఈ కేసుల్లో ఇరికించడం తో ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు, ఆయనకు మద్దతు గా డిజిటల్ సంతకాలు చెయ్యాలని ఏపీ టుమారో సంస్థ మహిళా ప్రతినిధులు ఇచ్చిన పిలుపుకు 62 దేశాల ప్రజలు స్పందించారన్నారు. 36 లక్షలాది మంది తెలుగు ప్రజలు చంద్రబాబు పై అమితమైన నమ్మకంతో ఉన్నట్లుగా ఈ సర్వే లో తేలిందన్నారు. వీళ్ళు తాము సేకరించిన 36 లక్షల డిజిటల్ సంతకాల ప్రతులను సోమవారం సుప్రీం కోర్టు కు అందజేయడం శు భపరిణామం అన్నారు. చంద్రబాబు పట్ల ఆరోపించబడిన కేసు అక్రమం అని భావిస్తే మద్దతు తెలియ చేయాలి అని ఒక వెబ్ సైట్ లో ఇచ్చిన పిలుపు మేరకు భారీ స్పందన లభించిందన్నారు.ఈ సంస్థకు తెలుగుదేశం పార్టీతో గానీ, మారె ఇతర రాజకీయ పార్టీ తో గానీ సంబంధం లేదన్నారు. కేవలం చంద్రబాబు గతంలో చేసిన అభివృద్ధి పనుల పట్ల ప్రజలు ఏ విధంగా స్పందిస్తారో తెలుసుకునే ప్రయత్నం ఇది అన్నారు. ఈ బృందం లో పెద్ది హేమ, పోతినేని యామిని, అవగడ్డ అనిత, శ్రీదేవి, రావి విజయ లక్ష్మి తదితరులు ఉన్నారన్నారు.

## జీవీఎంసీ ఉద్యోగులకు కమిషనర్ అభినందన



**విశాఖపట్నం, అక్టోబర్17, మేజర్‌న్యూస్:** విశాఖలోని జీవీఎంసీ ఉద్యోగులకు ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్‌లో చోటు దక్కడంపై అన్ని వర్గాలు సంతోషిస్తున్నాయి. ఆ సంఘంలో ఇక్కడి సూపరింటిండెంట్ అక్కరబోయిన అప్పలరాజు జనరల్ సెక్రటరీగా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మువ్వల రవి ట్రెజరర్‌గా ఎన్నికైనందుకు జీవీఎంసీలోని సహచర ఉద్యోగులు కూడా సంతోషించారు. ఈ క్రమంలో ఇటీవల విజయవాడలోని ఓ కార్యక్రమం నిర్వహించగా తాజాగా మంగళవారం జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పదవులు పొందిన వారందర్నీ సత్కరించారు. అదే విధంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు 'జెమ్స్' భవనంలో మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వామనరావు ఆధ్వర్యంలో పదవులు పొందిన వారంతా కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదరిక నిర్మూలన కోసమే సంక్షేమ పథకాలు అమలు

### జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ

### ఆరోగ్య సురక్ష ద్వారా వేల రూపాయల విలువ చేసే వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నాం.. -సర్పంచ్ బూరె బాబురావు




దేవరాపల్లి/కె.కోటపాడు.అక్టోబర్,17,మేజర్‌న్యూస్: ఇంటిల్లపాదీ సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలనే ఆకాంక్షతో సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ తెలిపారు. మండలంలోని బోయిల కింతాడ గ్రామం, కోటపాడు లోని చౌడువాడ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయాతాను కూడా ప్రభుత్వ ఆసుపత్రి లోనే వైద్య సేవలు పొందుతనాని ఆమె తెలిపారు. వేల రూపాయల విలువ చేసే వైద్య సేవలను ఉచితంగా మారుమూల గ్రామాలలో కోట్ల మంది ప్రజలకు సైతం అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనాని సర్పంచ్ బూరె బాబురావు తెలిపారు.ఈ సందర్భంగా పౌష్టిక ఆహార స్టాల్ సహా ల్యాబ్, రక్త పరీక్షలు, రోగి వివరాలు నమోదు చేసే స్టాల్ లను ఆమె పరిశీలించారు. అనంతరం అనురాధ, సర్పంచ్ బూరె బాబురావు, బిపి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరీ భాస్కర రావు, రెడ్డి జగన్మోహన్, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరినాయుడు, దట్ల శివాజీ మండల జగనన్న సచివాలయాల కన్వీనర్ కోటాన వెంకటరమణ, ఏటుకూరి అప్పారావు కోటపాడు పీసీడీఎస్ పిఒ మంగతాయారు గారు,స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు స్థానిక వైద్యాధికారులు లలిత హారిక, గోవింద రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు,గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునీకరణ పనులు వేగంగా పూర్తి చేయండి

### ఐటిడీఏ పీవో వి. అభిషేక్.



జి మాడుగుల అక్టోబర్ 17 మేజర్ న్యూస్.: కొత్తపల్లి జలపాతం ఆధునీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. మంగళవారం కొత్తపల్లి జలపాతాన్ని సందర్శించారు. జలపాతం ఆధునీకరణ పనులను పరిశీలించారు. పర్యాటక సీజన్ ప్రారంభం అవుతుంది కనుక పనులు వేగంగా పూర్తి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో పటిష్టమైన నాణ్యతలో పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివి ఆర్ ఎం. రాజు, ఏ ఈ దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు.